వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
శనివారం 15, జూన్ 2024 16 పేజీలు

# ధరణిలో పెండింగ్ ధరఖాస్తులను పరిష్కరించాలి



వీడియో కాన్ఫరెన్స్‌లో సిసిఎల్ఎ కమిషనర్ నవీన్ మిట్టల్

*మహబూబాబాద్, ప్రభాతవార్త*

ధరణిలో పెండింగ్‌లో ఉన్న ధరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని సిసిఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ జిల్లా కలెక్టర్‌లను ఆదేశించారు.

16 పేజీలో



# లోడ్ లారీ బోల్తా ఇద్దరు దుర్మరణం

- జమాయిల్ కర్రల లోడ్‌తో ఉన్న లారీ
- కర్రల కింద పడి ఇద్దరు దుర్మరణం
- ఒకరు పోలీస్, మరొకరు టీచర్ రెండు ఆటోలు ధ్వంసం
- సంఘటనా స్థలానికి జిల్లా ఎస్పీ
- న్యాయం చేయాలంటూ ఆదివాసీల ధర్నా





9 పేజీలో

# బడి బస్.. ఫిట్ లెస్





- ప్రమాదపుటంచుల్లో పిల్లల తరలింపు
- ఫిట్‌నెస్ టెస్ట్‌పై యాజమాన్యాలు నిర్లక్ష్యం
- కరువైన అధికారులు పర్యవేక్షణ
- తరుచుగా సంభవిస్తున్న ప్రమాదాలు
- కానరాని నివారణ చర్యలు
- కాలం వెళ్లదిస్తున్న స్కూల్ యాజమాన్యాలు
- ఆందోళన చెందుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు
- చర్యలకు సిద్ధమైన రవాణాశాఖ

2 లో..

*వరంగల్ ప్రతినిధి, ప్రభాతవార్త :*

వేసవి సెలవులు ముగిసి పాఠశాలలు పున:ప్రారంభమయ్యాయి. మరి పిల్లలను పాఠశాలలకు తరలించే బస్సులు భద్రమైనా ? అనే సందేహం ఇప్పుడు ఉమ్మడి వరంగల్ జిల్లాలో సర్వత్రావ్యక్తమవుతుంది. పుట్ట గొడుగులా వెలసిన ప్రైవేట్ పాఠశాలలు రూ. లక్షల్లో ఫీజులు వసూలు చేస్తున్నప్పటికీ ఫిట్‌నెస్ లేని బస్సులలో పిల్లలను తరలిస్తూ తరుచూ ప్రమాదాలకు కారకులవుతున్నారు. పర్యవేక్షించాల్సిన అధికారులు పట్టించుకోకపోవడంతో ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు కాలం చెల్లిన బస్సులకు కలర్లు వేస్తూ అనుభవం లేని డ్రైవర్లతో బస్సులను నడుపుతూ అధికారుల కళ్లు కప్పుతున్నారు. కండీషన్ లేని బస్సులలో పిల్లలను తరలిస్తూ వారి ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో బడి బస్సుల్లో పిల్లలను పంపించాలంటేనే తల్లిదండ్రులు భయపడే పరిస్థితి నెలకొంది

### కండిషన్లు లేని బస్సులే ఎక్కువ..

**పాఠశాలలు పున:ప్రారంభమయ్యాయి. దీంతో దూరప్రాంతల నుంచి వరంగల్‌కు పల్లె ప్రాంతాల నుంచి పట్టణ, మండల కేంద్రాలకు విద్యార్థుల కోసం వచ్చే స్కూల్ బస్సులు రోడ్డెక్కాయి. అయితే వాటిలో ఎక్కువగా కండిషన్లు లేని బస్సులే ఎక్కువగా ఉన్నాయని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. అయితే వరంగల్ పట్టణంలో సుమారుగా 1000పైగా ప్రైవేటు పాఠశాలల బస్సులు ఉన్నాయి. కొన్ని**

16 పేజీలో

# నిషేధిత గుట్కాలు, పొగాకు ఉత్పత్తులను విక్రయిస్తే కఠినచర్యలు

- బహిరంగ ప్రదేశాల్లో ధూమపానం, మద్యపానం నిషేధం
- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా



16 పేజీలో

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

నిషేధిత గుట్కాలు, పొగాకు ఉత్పత్తులను విక్రయిస్తే కఠినచర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా అన్నారు. శుక్రవారం జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ సమావేశ మందిరంలో డీసీపీ సీతారాంతో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా జాతీయ పొగాకు నియంత్రణ కార్యక్రమం (ఎన్టీసీపీ) కింద జిల్లాస్థాయిలో సమన్వయ కమిటీ (డీఎల్సీసీ) అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారత ప్రభుత్వం జాతీయ పొగాకు నియంత్రణ కార్యక్రమాన్ని 2007లో తీసుకొచ్చిందని అన్నారు. ప్రాణాంతకమైన పొగాకు ఉత్పత్తుల వాడకం, ధూమపానం నివారణ, విక్రయాల నిషేధం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. బహిరంగ ప్రదేశాల్లో ధూమపానం,

- ప్రమాదాలకు కారకులు
- ఠాణా నుంచి కదలని పోలీసులు
- నెంబర్ లేని వాహనాలే అనేకం



# మైనర్లకు వాహనాలు ర్యాష్ డ్రైవింగ్‌లు

8 లో..

*పరకాల-ప్రభాతవార్త:*

పరకాల పట్టణంలో నెంబర్‌లేని వాహనాలే అధికం.అందులో 75శాతం వాహనాలను డ్రైవింగ్ చేసేది మైనర్లే.వాళ్లు అతివేగంతో రాష్ డ్రైవింగ్ చేస్తూ ప్రమాదాలకు కారకులవుతున్నారు.కొన్ని సంఘటనల్లో అదుపు తప్పి పడిపోయి తమ ప్రమాదాలకు తామే కారకులవుతున్నారు. ర్యాష్ డ్రైవింగ్ వల్ల రోడ్డు ప్రక్కన వెళ్తున్న వారిని లేదా నిలబడిన వారి మీద నుంచి నడుపుతూ ఆక్సిడెంట్‌కు బాధ్యులవుతున్నారు.మైనార్టీ తీరని వారికి తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వకూడదని నిషేధాజ్ఞలు ఉన్న ఇక్కడ అమలు చేసే వారు లేరు.మైనర్లకు వాహనాలు ఇచ్చినట్లయితే రూ.25వేల జరిమానా, జైలు శిక్ష ఉంటుందని తల్లిదండ్రులకు ప్రభుత్వం హెచ్చరికలు జారీ చేసింది.అయినా పరకాలలో కూరగాయల మార్కెట్‌కు వెళ్లడానికి మైనర్‌లే వాహనాలను నడుపుతున్నారు.అలాగే పాఠశాలలో చదివే పిల్లలను

# బడి బస్, ఫిట్ లెస్

మొదటి పేజీ తరువాయి :

ప్రైవేట్ విద్యసంస్థలల యాజమాన్యాలు ట్రాన్స్ పోర్ట్ పేరిట విద్యార్థుల తల్లిదండ్రులు వద్ద నుంచి వేలకు వేల ఫీజులు కట్టించుకుంటున్నాయి. కానీ, పిల్లలు రక్షణ మాత్రం గాలికి వదిలేశాయి. ఫిట్‌నెస్ సర్టిఫికెట్ లేకుండానే ప్రైవేట్ విద్యాసంస్థలకు చెందిన సగం బస్సులు రోడ్డు ఎక్కేశాయి. విద్య సంవత్సరం ప్రారంభానికి ముందే ఆర్టీఏ ఆఫీసులో ఫిట్‌నెస్ సర్టిఫికెట్ పొందాల్సి ఉండగా చాలా వరకు స్కూల్ బస్సులు అటు వైపు వెళ్లడం లేదనే విమర్శలు ఉన్నాయి. విద్యార్థులను స్కూళ్లకు తరలించే బస్సుల కండిషన్ల విషయంలో విద్యాసంస్థల యాజమాన్యాలు పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నాయని పిల్లల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ఆర్టీఏ అధికారులు సైతం ఈ విషయంలో చూసీచూడనట్లుగా వ్యవహరిస్తున్నారని విమర్శలు కూడా ఉన్నాయి. ప్రభుత్వ నిబంధనల ప్రకారం 15 ఏళ్లు దాటిన బస్సులను రవాణాకు ఉపయోగించకూడదనే నిబంధనలు ఉన్నప్పటికీ అవేమి పరిగణలోకి తీసుకోని కొన్ని స్కూల్ యాజమాన్యాలు 15 ఏళ్ల దాటినా బస్సులకు కలర్లు వేసి రోడ్డు ఎక్కిస్తున్నారనే ఆరోపణలు వినవస్తున్నాయి.

**పట్టణంలో 1000 పాఠశాలల బస్సులు..**

వరంగల్, హనుమకొండ పట్టణంలో దాదాపు 1000పైగా ప్రైవేట్ పాఠశాలల బస్సులు ఉన్నాయి. ఇందులో వరంగల్‌లో 350 స్కూల్ బస్సులు ఉండగా, ఇప్పటి వరకు 270 మాత్రమే ఫిట్‌నెస్ సర్టిఫికెట్ చేయించుకున్నారు. శుక్రవారం రెండు కేసులు నమోదు చేశారు. అలాగా హనుమకొండలో 651 స్కూల్ బస్సులు ఫిట్ నెస్ సర్టిఫికెట్ పొందగా, 269 బస్సులు ఇంకా ఫిట్‌నెస్ చేయించుకోలేదు. ఇప్పటి వరకు 11 పాఠ శాలలపై కేసులు నమోదు చేశారు. ఇప్పటికైనా స్కూల్ యాజమాన్యాలు పిల్లలను తరలించే బస్సుల విషయంలో నిబంధనలు పాటించి పిల్లల రక్షణ పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాలని.. అధికారులు సైతం కఠినంగా వ్యవహరించి ప్రైవేట్ స్కూల్ బస్సులను తనిఖీ చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.

**ఫిట్‌నెస్ అంటే ..**

స్కూల్ బస్సులు ఇంజన్ నుంచి టైర్ల వరకు రవాణశాఖ నిబంధనల మేరకు ఉండాలి. చివరకు బస్సుల్లో సీట్లు చిరిగిపోయినా ఫిట్నెస్ లేదని రవాణాశాఖ అనుమతి నిరాకరిస్తుంది. ప్రతీ అంశాన్ని తనిఖీ చేసిన తర్వాతనే వాహనానికి ఫిట్‌నెస్ సర్టిఫికెట్ జారీ చేస్తారు.

**ఫిట్‌నెస్ లేకుంటే చర్యలు :** పుప్పల శ్రీనివాస్, జిల్లా రవాణాధికారి

రవాణా నిబంధనల ప్రకారం ప్రతీ పాఠశాల బస్సుకు ఫిట్‌నెస్ టెస్ట్ చేయించుకోవాలి. ఫిట్‌నెస్ లేకుండా పాఠశాల బస్సులు రోడ్లపై తిరిగితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటాం. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠినంగా వ్యవహరిస్తాం. విద్యా సంస్థల యాజమాన్యాలు త్వరలగా వాహనాలకు ఫిట్‌నెస్ చేయించాలి.

**హెచ్చరికలు చేసినా.** కేంద్రం కొత్తగా తెచ్చిన నిబంధన ప్రకారం వాహనం ఫిట్‌నెస్ చేయకుంటే తిరిగి సామర్థ్య పరీక్షలు నిర్వహించే వరకు రోజుకు రూ.50లు చొప్పున ఏడాదికి రూ.18వేల అపరాధ రుసుం చెల్లించాల్సి ఉంటుంది. అయినా విద్యాసంస్థల్లో చలనం కనిపించ్లేదు. విద్యార్థులను సురక్షితంగా చేర్చే బాధ్యత ఆయా సంస్థలదే. దీనికోసం ప్రతి బస్సుకు ఫిట్‌నెస్ టెస్టులు చేయించాలి. ఈ పరీక్షల ధ్రువీకరణ పత్రం లేకుండా రోడ్డెక్కితే బస్సులను సీజ్ చేస్తామని అధికారులు హెచ్చరిస్తున్నారు.

**నిబంధనలు ఇవీ.**

వాహనాలకు ఫిట్నెస్ పరీక్ష చేయించాలంటూ ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకోవాలి. దరఖాస్తులో పాఠశాల వివరాలు, బస్సు మోడల్, డ్రైవర్ వివరాలు. అటెండెంట్ ఫొటోలు, బస్సు నడిచే మార్గం, సీట్ల పరిమితి, సెల్ నంబర్ తదితర వివరాలు నమోదు చేయాలి. నిబంధనల మేరకు వాహనంలో మెడికల్ కిట్లు, గాలి, వెలుతురు వచ్చేలా కిటికీలు, సీట్ల మధ్య రాడ్లు అమర్చి ఉండాలి. విద్యార్థులు బస్సులో ఎక్కేందుకు, దిగేందుకు అనుకూలంగా 325 మీ.మీ ఎత్తులో బస్సు మెట్లు ఉండాలి. ఆపద సమయంలో దిగేందుకు అత్యవనర ద్వారం తప్పకుండా ఉండాలి. విద్యార్థులు బస్సు దిగేటప్పుడు, ఎక్కేటప్పుడు డ్రైవర్‌కు కనబడేలా రెండు వైపులా సైడ్ అద్దాలు, అన్ని కిటికీలకు ఇనుప జాలీలు ఉండాలి. వాహనం టైర్లు, బ్రేక్‌లు నాణ్యతతో ఉండేలా చూసుకోవాలి. బస్సుపై పాఠశాల పూర్తి వివరాలు రాసి ఉంచాలి. పాఠశాల బస్సుల నడిపే డ్రైవర్లకు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు నిర్వహించాలని సూచిస్తున్నారు. రాత్రి వేళల్లో బస్సులను గుర్తుపట్టేలా నాలుగు వైపులా రేడియం స్టిక్కర్లు ఏర్పాటు చేసుకోవాలి.




# విద్యా వ్యవస్థను శాసిస్తున్న ఉపాధ్యాయ సంఘాలు

**చింతపల్లి,14జూన్,ప్రభాతవార్త:** నల్లగొండ జిల్లా చింతపల్లి మండలంలో ప్రభుత్వ విద్యా వ్యవస్థ అధికారులతో నడుస్తోందా, లేక ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో నడుస్తుందా అర్థం కాని పరిస్థితి నెలకొందని జరుగుతున్న పరిణామాలను చూస్తే ఎవరికైనా అర్థమవుతుంది. విద్యార్థులకు విద్యాబుద్దులు నేర్పి ఉన్నత శిఖరాలకు చేరేలా తీర్చిదిద్దాల్సిన ప్రభుత్వ ఉపాధ్యాయులు విద్యావ్యవస్థలో తమ గుర్తింపు కోసం ప్రాకులాడుతూ ఉపాధ్యాయ సంఘాలను అడ్డుపెట్టుకుని పాఠశాలలో పిల్లలను గాలికొదిలేసి పచ్చ ఇంకు(గెజిటెడ్) ప్రధానోపాధ్యాయులుగా బాధ్యతలను స్వీకరించిన వారికి శుభాకాంక్షలు తెలపడానికి ఏకంగా విధులకు డుమ్మాకొట్టి చెట్టాపట్టాలు వేసుకుంటూ తిరుగుతున్న సంఘటన చింతపల్లి మండలంలో శుక్రవారం పలువురిని ఆశ్చర్యానికి గురి చేసింది. పూర్తి వివరాల్లోకి వెళితే.. చింతపల్లి మండలంలో ఇటీవల నిర్వహించిన మల్టీ జోన్ -2 గెజిటెడ్ ప్రధానో పాధ్యాయులుగా బాధ్యతలు స్వీకరించిన వారికి శుభాకాంక్షలు తెలపడానికి మండల ఉపాధ్యాయ సంఘాల నాయకులు తమ పలుకుబడి నిరూపించుకునేందుకు ఎకంగా విధులకు డుమ్మా కొట్టి పాఠశాల విద్యార్థులను గాలికి వదిలేసి కాంప్లెక్స్ హెడ్మాస్టర్ల పాఠశాల చుట్టూ తిరుగుతూ వారికి సత్కారాలు చేస్తున్నారు. మండల ఉపాధ్యాయ సంఘాల ప్రెసిడెంట్‌లే కాకుండా వారితోపాటు వివిద హోదాలలో ఉన్నవారిని కూడా వెంటబెట్టుకుని పాఠశాల విధులకు ఆటంకం కలిగించి చేసిందేదో ఘనకార్యం అయినట్లు తమ వాట్సప్ స్టేటస్‌లు పెట్టుకుంటూ ప్రెస్ నోట్‌లు సైతం రిలీజ్ చేయడంపై విద్యార్థి సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. మండంలో పాఠశాలలను బలోపేతం చేసి విద్యాభివృద్ధిలో చింతపల్లి మండలాన్ని ముందువరుసలో ఉంచేందుకు కృసి చేయాల్సిన ఉపాధ్యాయ సంఘాల నాయకులే కాంప్లెక్స్ హెడ్మాస్టర్లు, ఎంఈవో పర్మిషన్‌లు తీసుకోకుండా ఉపాధ్యాయ సంఘాలే విద్యావ్యస్థను నడుపుతున్నట్లు ఉన్నతాధికారులకు విలువ ఇయ్యకుండా మేమే రాజులం, మేమే మంత్రులం అన్న చందంగా విధులకు హాజరై అటెండెన్స్ వేసుకొని ఉదయం 11 గంటలనుండి సాయంత్రం 4 గంటల వరకు విద్యార్థులను పాఠశాలలో అనాథలుగా వదిలేయడం, ఉపాధ్యా సంఘాల నాయకులే ఇలా చేయడం ఏమిటని విద్యార్థి సంఘాల నాయకులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి మండలంలో ఉపాధ్యాయులను క్రమశిక్షణలో పెట్టి విద్యావ్యవస్థ బలోపేతానికి కృషి చేయాలని మండల ప్రజలు, విద్యార్థి సంఘాలు, విద్యావేత్తలు కోరుతున్నారు.

**ఎంఈవో గురువారావు వివరణ:**

పాఠశాలలు నడుస్తున్న సమయంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు నూతనంగా విధులు చేపట్టిన కాంప్లెక్స్ హెడ్మాస్టర్లకు శుభాకాంక్షలు తెలప డానికి వెళ్లిన విషయం వాస్తవమే. విధులకు డుమ్మా కొట్టి ఉపాధ్యాయ సంఘాల నేతలు కాంప్లెక్స్ హెడ్మాస్టర్లకు శుభాకాంక్షలు తెలియ జేయడం సబబు కాదు. ఉపాధ్యాయ సంఘాల నాయకులు తమ పద్ధతి మార్చుకోవాలి. ఇలాంటి ఘటనలు పునరావృతం అయితే జిల్లా ఉన్నతాధికారులకు తెలియజేసి తగిన చర్యలు తీసుకుంటాం.

**ఎబివిపి రాష్ట్ర నాయకులు గోపిచంద్:**

చింతపల్లి మండలంలోని పాఠశాలలో బలోపేతం చేయాల్సిన ఉపాధ్యాయ సంఘాల నాయకులే మండల విద్యాశాఖ అధికారికి తెలియకుండా తమ ఇష్టానుసారంగా వ్యవహరించడం సిగ్గు చేటు. మూతబడిన పాఠశాలలు తిరిగి ప్రారంభించి పేద విద్యార్థులకు ఉచిత విద్యను అందుబాటులోకి తేవాలి. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఉపాధ్యాయ సంఘాలపై చర్యలు తీసుకోవాలి.



# ఎరువుల దుకాణాల యజమానులు ప్రభుత్వ నిబంధనలు పాటించాలి

ః ఏవో సరిత

**హాలియా, ప్రభాతవార్త, జూన్ 14ః** ఎరువుల దుకాణ యజమానులు



ప్రభుత్వ నిబంధనలు పాటించాలని లేని పక్షంలో తగిన చర్యలు తీసుకుంటామని అనుములమండల వ్యవసాయాధికారి సరిత అన్నారు. శుక్రవారం హాలియా మున్సిపాలిటీలోని పలు ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఎరువుల దుకాణాల్లో స్టాక్ వివరాలను, రిజిస్టర్‌లను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ నాణ్యత పరిణామాలను, ధరల విషంలో అక్రమాలకు పాల్పడితే కేసు నమోదు చేసి దుకాణ అనుమతిని రద్దు చేస్తామని హెచ్చరించారు అదే విధంగా కొనుగోలుదారులకు రసీద్‌లను ఇవ్వాలని లేనిపక్షంలో కఠిన చర్యలు తప్పవన్నారు. అమె వెంట వ్యవసాయ శాఖ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# అంతర్ రాష్ట్ర సెల్‌ఫోన్ చోరీ చేసిన దొంగల ముఠా అరెస్టు

*చౌటుప్పల్, జూన్ 14 ప్రభాతవార్త*

చౌటుప్పల్ మండలం ధర్మోజిగూడెం స్టేజి వద్ద జాతీయ రహదారిపై వాహనాలను తనిఖీ చేస్తున్న సమయంలో సెల్‌ఫోన్ చోరీ చేసే ముఠా పట్టుబడిన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. చౌటుప్పల్ పోలీస్ ఇన్స్‌పెక్టర్ అశోక్‌రెడ్డి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ధర్మోజిగూడెం స్టేజి వద్ద వాహనాలను తనిఖీ చేస్తున్న సమయంలో అనుమానాస్పదంగా వెళ్తున్న కారు నెం. ఎపి 28 డిఎల్ 6899ను అదుపులోకి తీసుకుని విచారించామన్నారు. కారులో ప్రయాణిస్తున్న గొర్ల శివ, అంబటి శ్రీను, మేకల క్రాంతిలను అదుపులోకి తీసుకోగా, అమ్మరి గణేష్ పరారిలో ఉన్నారు. వారి వద్ద నుంచి వివిధ ప్రాంతల్లో చోరీ చేసిన 28 మొబైల్స్, రూ.10500ల నగదు, కారును స్వాదీనం చేసుకున్నారు. పట్టుబడిన ముఠా ఎలాంటి కష్టం చేయకుండా జల్సాలకు అలవాటు పడి సులువుగా డబ్బులు సంపాదించాలన్న లక్ష్యంతో కారులో ప్రయాణిస్తూ రద్దీగా ఉన్న ప్రాంతల్లో ఆర్టీసి బస్సులో ఎక్కి బస్సుల్లోని ప్రయాణికుల నుంచి సెల్‌ఫోన్లు చోరీ చేయడం జరుగుతుందని ఒప్పుకున్నారని ఆయన తెలిపారు. వీరిపై ఉమ్మడి రాష్ట్రంలో పలు ప్రాంతల్లో కేసులు నమోదు అయినట్లు తెలిపారు. ఇదే క్రమంలో ఈ నెల 2వ తేదీన అమ్మోరు గణేస్ కారులో హైద్రాబాద్ నుంచి చౌటుప్పల్ ఆర్టీసి బస్టాండ్ వద్దకు వచ్చి హైద్రాబాద్‌కు పోయే బస్సులో చాలా రద్దీగా ఉన్న దానిలో ఓ వ్యక్తి జేబులో ఉన్న రెడ్మి 13సి ఫోన్‌ను దొంగిలించాడు. ఆ తర్వాత సదరు ఫోన్ నెం. 9912577879 నుంచి ఫోన్ పే ద్వారా వారి అవసరాలకు డబ్బులు వాడుకుంటున్న సమయంలో పోలీసులకు వచ్చిన పిర్యాదు మేరకు కాల్ డేటా ఆదారంగా ఫోన్ లోకేషన్‌ను కనుగొని శుక్రవారం ధర్మోజిగూడెం స్టేజి వద్ద పట్టుబడినట్లు తెలిపారు. అంతర్ రాష్ట్ర సెల్‌ఫోన్ చోరీ ముఠాను పట్టుకున్న పోలీసు సిబ్బందిని అబినందించారు.

# నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యం

*బీబీనగర్, జూన్ 14 ప్రభాతవార్త*

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యమని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. మండలంలోని కొండమడుగు గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డితో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. పాఠశాల అభివృద్ధి కోసం రూ.2 వేల కోట్ల నిధులు మంజూరు చేసిందన్నారు. అమ్మ ఆదర్శ పాఠ శాలల భాగంగా పాఠశాలలను అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దాలనే ప్రభుత్వ లక్ష్యమన్నారు. పాఠశాల అభివృద్ధి కోసం రూ.2 వేల కోట్ల నిధులు మంజూరు చేసిందన్నారు. అమ్మ ఆదర్శ పాఠ శాలల భాగంగా పాఠశాలలను అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దాలనే లక్ష్యంతో సిఎం రేవంత్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ బడిబాటను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# అధికార లాంఛనాలతో కానిస్టేబుల్ అంత్యక్రియలు

గూడూరు, జూన్ 14, ప్రభాతవార్త







గూడూరు మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్‌లో శుక్రవవారం ఉదయం ఓ లారీ బోల్తాకొట్టిన సంఘటనలో మృతి చెందిన కానిస్టేబుల్ ధనసరి పాపారావు అంత్యక్రియలను అదేరోజు సాయంత్రం ఆధికార లాంఛనాల మధ్య నిర్వహించారు. పాపారావు మృతదేహాన్ని పోస్టుమార్టం అనంతరం అతని స్వగ్రామమైన మండలంలోని మట్టెవాడ శివారు కొంగరిగిద్దకు తరలించారు. అక్కడ పాపారావు మృతదేహాన్ని అన్ని సాంప్రదాయక లాంఛనాల అనంతరం గ్రామస్తులు, బంధువుల కన్నీటి వీడ్కోలు మధ్య ఊ రేగింపుగా స్మశానవాటికకు తరలించారు. మహబూబాబాద్ డిఎస్పీ తిరుపతిరావు కానిస్టేబుల్ పాపారావు మృతదేహాన్ని సందర్శించి పూలమాలలతో నివాళులర్పించారు. ఆ తర్వాత అధికారిక లాంఛనాల మధ్య పాపారావు అంత్యక్రియలు నిర్వహించారు. అంత్యక్రియల కార్యక్రమంలో గూడూరు సిఐ బాబురావు, ఎస్ఐ నగేష్, కొత్తగూడ ఎస్ఐ దిలీప్‌తో పాటు వివిధ పోలీస్‌స్టేషన్ల నుండి తరలివచ్చిన సిఐలు, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

## మృతదేహాలను సందర్శించిన ఎమ్మెల్యే

### కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

గూడూరు, జూన్ 14, ప్రభాతవార్త

గూడూరు బస్టాండ్ సెంటర్‌లో శుక్రవారం ఉదయం జమాయిల్ కర్ర లోడ్‌తో ఉన్న లారీ బోల్తా కొట్టిన సంఘటనలో మృతి చెందిన కానిస్టేబుల్ పాపారావు, టీచర్ దేవేందర్‌ల మృతదేహాలను మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ సందర్శించి నివాళులర్పించారు. గూడూరుకు చేరుకున్న ఎమ్మెల్యే పాకాలవాగు సమీపంలో ఉన్న మార్చురీకి వెళ్లి అందులో ఉంచిన వీరిద్దరి మృతదేహాలను సందర్శించారు. ప్రమాద సంఘటన వివరాలను అక్కడున్న పోలీసు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇద్దరు ఉద్యోగుల మృతి పట్ల ఆయన తన సంతాపం ప్రకటించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అంతకుముందు గూడూరు శివారు వడ్డెరగూడెం గ్రామంలో మూడు రోజుల క్రితం మృతి చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు శివరాత్రిసాయిలు ఇంటికి వెళ్లి ఆయన చిత్రపటం వద్ద నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట డిసిసి అధ్యక్షుడు భరత్‌చందర్‌రెడ్డితో పాటు స్థానిక కాంగ్రెస్‌నాయకులు పలువురు పాల్గొన్నారు.



పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే....

లారీ బోల్తా కొట్టిన సంఘటనలో మృతి చెందిన పాపారావు, దేవేందర్‌ల మృతదేహాలను మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్ శుక్రవారం సందర్శించారు. ప్రమాద సంఘటన గురించి తెలుసుకొని గూడూరుకు చేరుకున్న శంకర్‌నాయక్ స్థానిక బిఆర్ఎస్ నాయకులతో కలిసి మార్చురీ వద్దకు వెళ్లి అందులో ఉంచిన మృతదేహాలను సందర్శించి నివాళులర్పించారు. అనంతరం అక్కడే ఉన్న మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించారు. శంకర్‌నాయక్ వెంట వైస్ఎంపిపి ఆరె వీరన్నతో పాటు పలువురు బిఆర్ఎస్ స్థానిక నాయకులు ఉన్నారు.

## గూడూరులో ఎఐకెఎంఎస్ ధర్నా

గూడూరు, జూన్ 14, ప్రభాతవార్త




రైతాంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత రైతుకూలీసంఘం (ఎఐకెఎంఎస్) మండలశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక తహసీల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని డిటి కోమలకు అందజేసారు. ఈ సందర్భంగా ఎఐకెఎంఎస్ రాష్ట్ర కోషాధికారి నందగిరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వానాకాలం వ్యవసాయసాగు సీజన్ ప్రారంభమైనప్పటికీ రైతాంగానికి సరిపడా విత్తనాల పంపిణి జరగడం లేదని, అన్ని రకాల నాణ్యమైన విత్తనాలను, ఎరువులను ప్రభుత్వం సబ్సిడీపై అందజేయాలని డిమాండ్ చేసారు. కల్తీ విత్తనాలు, పురుగుల మందుల విక్రయాలను అరికట్టాలని, ఇలాంటి చర్యలకు పాల్పడే వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. రైతులకు రూ.2 లక్షల రుణమాఫీని వెంటనే అమలు చేయాలని, రైతులు పండించిన అన్ని రకాల పంటలకు ముందుగానే మద్దతు ధర ప్రకటించాలని, అన్ని రకాల ధాన్యానికి రూ.5 వందల బోనస్ వర్తింపజేయాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు యాకన్న, భరత్, సమ్మన్న, వెంకన్న, జనార్ధన్, లక్ష్మయ్య, రజిత, లక్ష్మి, శివకుమార్, జంపయ్య పాల్గొన్నారు.

## గూడూరు సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేత

గూడూరు, జూన్ 14, ప్రభాతవార్త

గూడూరులోని 33/11 విద్యుత్ సబ్‌స్టేషన్‌లో ఈనెల 15న నిర్వహణ పనులు చేపడుతున్నందున ఆరోజు ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఎఇ ప్రణీత్ తెలిపారు. సబ్‌స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాల గృహ, వ్యవసాయ విద్యుత్ వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని ఎఇ కోరారు.

## మర్రిగూడెం మత్స్యపారిశ్రామిక సొసైటీ కార్యవర్గం

గంగారం, జూన్ 14, ప్రభాతవార్త

మండలంలోని మర్రిగూడెం గిరిజన మత్స్య పారిశ్రామిక సహకార సంఘం నూతన కార్యవర్గ ఎన్నికను శుక్రవారం నిర్వహించారు. ముందుగా ప్రకటించిన విధంగా ఎన్నికల అధికారి ఎండి యాకుబలీ ఆధ్వర్యంలో సొసైటీ కార్యవర్గ ఎన్నిక ప్రక్రియ చేపట్టారు. ఏకగ్రీవంగా జరిగిన ఈ ఎన్నకల ప్రక్రియలో సొసైటీ అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా పులసం వెంకటేష్, ఈసం రాజేశ్వర్‌రావు, కార్యదర్శిగా మద్దెల సాంబయ్యను ఎన్నుకున్నారు. డైరెక్టర్లుగా పుల్సం బుచ్చిరాములు, పుల్సం రాజేశ్వర్‌రావు, పుల్సం సంపత్, మద్దెల మల్లయ్య, మద్దెల సూర్యనారాయణ, సువర్ణపాక లక్ష్మినర్సులు ఎన్నికయ్యారు. ఎన్నికల పత్రాలను ఎన్నికల అధికారి కార్యవర్గానికి అందజేసారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ ప్రతినిధులు మాట్లాడుతూ చేపల చెరువుల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. తమ ఎన్నికకు సహకరించినవారికి కృతజ్ఞతలు తెలిపారు.






## పురుగులమందు తాగిన వ్యక్తి మృతి

గూడూరు, జూన్ 14, ప్రభాతవార్త

మూడు రోజుల క్రితం పురుగులమందు తాగి చికిత్స పొందుతున్న మండలంలోని చక్రుతండాకు చెందిన అజ్మీర మల్లానాయక్(35) శుక్రవారం మృతి చెందాడు. ఇంట్లో గొడవల నేపథ్యంలో మనస్తాపానికి గురై ఈనెల 12న పురుగులమందు తాగి ఇంటికొచ్చిన మల్లానాయక్ అస్వస్థతకు గురికాగా వెంటనే గూడూరు సివిల్ ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విశమంగా ఉండడంతో మానుకోట ఏరియా ఆసుపత్రికి తరలించారని తండావాసులు తెలిపారు. అక్కడ కూడా వైద్యులు చేతులెత్తేయడంతో వరంగల్ ఎంజిఎంకు తరలించి చికిత్స చేయిస్తుండగా మల్లానాయక్ శుక్రవారం మృతి చెందినట్లు వారు తెలిపారు. సంఘటనపై గూడూరు పోలీసులకు సమాచారమిచ్చినట్లు తెలిపారు.

## ఉపాధ్యాయుడి కుటుంబానికి రూ.20 లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి

గూడూరు, జూన్ 14, ప్రభాతవార్త



విధి నిర్వహణకు వెళుతూ గూడూరు బస్టాండ్ సెంటర్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ములుగు జిల్లా రాయినగూడెం గిరిజన ఆశ్రమపాఠశాల సిఆర్‌టి ఉపాధ్యాయుడు చుంచ దేవేందర్ కుటుంబానికి ప్రభుత్వం రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని సిఆర్‌టిల సంఘం రాష్ట్ర, జిల్లా అధ్యక్షులు మాలోతు సోమేశ్వర్, దారావతు బాలాజీలు డిమాండ్ చేసారు. దేవేందర్ మృతదేహాన్ని వారు సందర్శించి నివాళులర్పించారు. గత పదమూడేళ్లుగా సిఆర్‌టిగా విధులు నిర్వహిస్తున్న దేవేందర్ అకాల మరణం పట్ల వారు తమ దిగ్భ్రాంతిని వ్యక్తం చేసారు. దేవేందర్ కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా చెల్లించడంతో పాటు అతని భార్యకు ప్రభుత్వ ఉద్యోగం కల్పించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేసారు. వీరి వెంట పలువురు ఆ సంఘం జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## కస్తూర్బా ఉద్యోగిపై వచ్చిన ఆరోపణలపై విచారణ

గూడూరు, జూన్ 14, ప్రభాతవార్త



మండలంలోని బ్రాహ్మణపల్లిలోని కస్తూర్బా బాలికల గురుకుల విద్యాలయంలో పిఇటిగా విధులు నిర్వహిస్తున్న ఉద్యోగినిపై స్థానికులు చేసిన ఫిర్యాదుల నేపథ్యంలో జిసిడిఓ విజయకుమారి శుక్రవారం విచారణ చేపట్టారు. ఈమేరకు కస్తూర్బా గురుకులాన్ని సందర్శించిన జిసిడిఓ గురుకులంలోని పలు రికార్డులను పరిశీలించారు. కాగా గురుకులంలో పిఇటిగా పని చేస్తున్న రజిత తప్పుడు ధృవీకరణ పత్రాలతో విధుల్లో చేరినట్లు గ్రామస్తులు చేసిన ఫిర్యాదు మేరకు డిఇఓ ఆదేశాలననుసరించి జిసిడిఓ శుక్రవారం తమ గురుకులాన్ని సందర్శించారని గురుకులం ప్రత్యేకాధికారి సునిత తెలిపారు. విచారణ నివేదికను డిఇఓకు అందజేయనున్నట్లు ఆ అధికారిణి చెప్పారని సునిత తెలిపారు.

# 1104 కార్మిక సంఘం తోనే విద్యుత్ ఉద్యోగుల సంక్షేమం

**-రాష్ట్ర అధ్యక్షులు వి.వెంకటేశ్వర్లు**

**-సమస్యలు పరిష్కారం**

**కాకుంటే సమ్మేకైనా సిద్ధం**

**-ప్రధాన కార్యదర్శి సాయిబాబు**

*గణపురం, జూన్ 14, ప్రభాతవార్త*



1104 కార్మిక సంఘం తేనే విద్యుత్ ఉద్యోగుల సంక్షేమం అని రాష్ట్ర యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు వి. వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం మండలంలోని కాకతీయ థర్మల్ విద్యుత్ కేంద్రంలో 1104 యూనియన్ కేటిపిపి రీజినల్ సెక్రటరీ ఊరుకొండ సమ్మయ్య ఆధ్వర్యంలో కార్మికుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా 1104 యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు వి.వెంకటేశ్వర్లు హాజరై మాట్లాడుతూ... గడిచిన 74 సంవత్సరాలుగా కుల, మతాలకి అతీతంగా..ఏ రాజకీయ పార్టీకి అనుబంధం లేకుండా కేవలం కార్మిక సంక్షేమం కోసం అనునిత్యం శ్రమించే కార్మిక సంఘంగా విద్యుత్ ఉద్యోగ-కార్మికుల హృదయాలలో సుస్థిర స్థానం సంపాదించిన సంఘం 1104 అని తెలిపారు. ఇటువంటి సంఘంలో సభ్యులుగా ఉన్నందుకు మనమంతా గర్వించాలని తెలుపుతూ నూతన కమిటీ రెట్టించిన ఉత్సాహంతో కార్మిక వర్గ సంక్షేమం కోసం పనిచేయాలని కోరారు. అనంతం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాయిబాబు మాట్లాడుతూ... న్యాయపరమైన ఇబ్బందుల పేరులో విద్యుత్ రంగంలో ఉద్యోగులు గడిచిన 3 సంవత్సరాలుగా పదోన్నతులకు నోచుకోవడం లేదని తక్షణమే విద్యుత్ ఉద్యోగులకు ప్రమోషన్లు ఇవ్వాలని, పెండింగ్ లో ఉన్న డిఎ తక్షణం రీలీజ్ చేయాలని, అనేక రకాల ఇబ్బందులతో ట్రాన్స్ఫర్ల కోసం ఎదురుచూస్తున్న ఉద్యోగులకు తక్షణం బదిలీలు ఇవ్వాలని కోరారు. విద్యుత్ ఉద్యోగులకు, ఆర్టిజన్లకు కోటి రూపాయల బీమా సౌకర్యం కల్పించాలని, ఆర్టిజన్ ఉద్యోగులకు నిబంధనలను అనుసరించి పదోన్నతులు కల్పించాలని, సీనియర్ ఫోర్‌మెన్ పోస్టులను మంజూరు చేయాలని తెలిపారు. వివిధ జనరేటింగ్ స్టేషన్‌లకు ఉద్యోగుల నిష్పత్తి దృష్ట్యా సాంక్షన్ పోస్టులను ఏర్పాటు చేయాలని, ఈ విధంగా రాష్ట్రవ్యాప్త సమస్యలపై ఇప్పటికే యాజమాన్యాన్ని పిఎన్సి మీటింగ్ అడగడం జరిగిందని, సాధ్యమైనంత త్వరలో ఈ సమస్యల పరిష్కారం కాకుంటే ఉద్యోగుల పక్షాన అవసరమైన ఉద్యమ బాట పెట్టవలసి ఉంటుందని యాజమాన్యానికి తెలిపినట్లుగా ప్రధాన కార్యదర్శి సాయిబాబు తెలిపారు. అదేవిధంగా నూతన కమిటీని చీఫ్ ఇంజనీర్ సిద్ధయ్య కు పరిచయం చేస్తూ కేటిపిపి నందు ఉద్యోగులు, ఆర్టిజన్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని, క్వార్టర్ల అలాట్మెంట్లు నిబంధనలకు అనుగుణంగా చేయాలని, కన్స్యూమర్ స్టోర్స్ నందు ఓ అండ్ ఎం ఉద్యోగులకు కమిటీలలో ప్రాధాన్యత కల్పించాలని, కార్మిక సంఘాలను ఎటువంటి వివక్ష లేకుండా చూడాలని, ల్యాండ్ లూజర్స్ లో మిగిలిన 64 మందికి ఆర్టిజన్ ఉద్యోగాలు కల్పించాలని, 1104 కార్మిక సంఘానికి యూనియన్ కార్యాలయం ఏర్పాటు చేయాలని తెలిపారు. నూతనంగా యూనియన్ లోకి వచ్చిన సుమారు 150 మంది సభ్యులు, నాయకులు ఐక్యంగా సమస్యల పరిష్కారం కోసం నిలుస్తూ యూనియన్ బలోపేతానికి శ్రమించాలని తెలిపారు. ఎన్నికలలో రీజినల్ అధ్యక్షులుగా ఊరుగొండ సమ్మయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ గా శ్రీనివాస్, రీజినల్ కార్యదర్శిగా కనకరాజు, అడిషనల్ సెక్రటరీగా అనంతరామయ్య పబ్లిసిటీ సెక్రటరీగా వంగ కుమారస్వామి అను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరితో పాటు 26 మందితో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్ సుధీర్, జెన్కో అధ్యక్ష కార్యదర్శులు కే. రాజేందర్,కే. కోటేశ్వరరావు, వర్కింగ్ ప్రెసిడెంట్, వి. దుర్గా అశోక్, ఆర్గనైజింగ్ సెక్రటరీ కే.చంద్రయ్య, ఎన్పీడిసిఎల్ కంపెనీ 1104 అడిషనల్ సెక్రటరీ రంగారావు, భూపాల్‌పల్లి రీజినల్ కార్యదర్శి జహూర నూతన నాయకులు సంపత్, జలంధర్ చారి, చంద్రమౌళి, నరేందర్, ఎల్ల స్వామి, రాజ్ కుమార్, తిరుపతి, అనిత, వసంత ముమీనా తదితరులు పాల్గొన్నారు.




**కాటారం,కాళేశ్వరం, మల్హర్‌రావు, మహాముత్తారం**

## సమాచారం మాకు బహుమతి మీకు

**మావోల ఫోటోలతో అవగాహన కల్పిస్తున్న ఎస్సై భవాని సేన్**

*కాళేశ్వరం, జూన్ 14, ప్రభాతవార్త*



మహాదేవపూర్ మండలం కాళేశ్వరం అంతరాష్ట్ర వంతెన వద్ద శుక్రవారం ఎస్సై భవాని సేన్ ఆధ్వర్యంలో ముమ్మర వాహన తనిఖీలు నిర్వహించారు. ములుగు జిల్లాలో మావోయిస్టులు దుశ్చర్యలకు పాల్పడుతున్న నేపథ్యంలో అంతర్ రాష్ట్ర చెక్ పోస్ట్ వద్ద విస్తృత వాహన తనిఖీలు నిర్వహిస్తున్నామని ఎస్సై తెలిపారు. ఇరు రాష్ట్రాల నుండి రాకపోకలు కొనసాగిస్తున్న వాహనాలను నిలిపి క్షుణ్ణంగా తనిఖీలు చేసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనుమానంగా కనిపించిన వ్యక్తులను విచారించి వదిలేశారు. కాళేశ్వరం పోలీస్ స్టేషన్ పరిధిలోని గోదావరి పరివాహక గ్రామాలైనటువంటి కన్నెపల్లి, బీర సాగర్‌లో గుర్తుతెలియని అనుమానస్పద వ్యక్తులు కనిపించిన కాళేశ్వరం పోలీస్ స్టేషన్ కు లేదా 100 నెంబర్ కు డయల్ చేసి సమాచారం అందివ్వాలని అన్నారు. అదేవిధంగా మావోయిస్టు కార్యకలాపాలకు మావోయిస్టులకు సహకరించిన చట్టారీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రజలకు పోలీసులు విజ్ఞప్తి చేస్తే మావోల సమాచారం అందిస్తే నగదు బహుమతులు అందజేస్తామని వంతెన వద్ద మావోయిస్టుల ఫోటోలతో కూడిన కరపత్రాలను వాహనదారులకు గ్రామస్తులకు చూపిస్తూ అవగాహన కల్పించారు. మావోల సమాచారం పోలీసులకు అందిస్తే వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని ఎస్సై భవాని సేన్ తెలిపారు. వారి వెంట సివిల్ సిఆర్‌పిఎఫ్ పోలీసులు ఉన్నారు.

# తెలంగాణలో తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం తీసుకొస్తాం

**-ప్రజల హృదయాల్లో**

**ఎన్టీఆర్ చిరస్మరణీయం**

**-భూపాలపల్లి జిల్లా బాధ్యులు**

**మొక్కిరాల జనార్ధన్ రావు**

**-గణపురం మండల కేంద్రంలో**

**ఘనంగా టిడిపి శ్రేణుల**

**విజయోత్సవ సంబరాలు**

*గణపురం, జూన్ 14, ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవాన్ని తీసుకొస్తామని తెలుగుదేశం పార్టీ భూపాలపల్లి జిల్లా బాధ్యులు మొక్కిరాల జనార్ధన్ రావు అన్నారు. శుక్రవారం గణపురం మండల కేంద్రంలో టిడిపి జిల్లా నాయకులు, ఎన్టీఆర్ వీరాభిమాని దండుగుల అశోక్ ఆధ్వర్యంలో నందమూరి తారక రామారావు చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి టపాకాయలు పేల్చి సంబరాలను నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఐదు సంవత్సరాలకే జగన్ పాలనను పాతాళంలోకి తొక్కారని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రజలు చంద్రబాబు నాయుడుకి మద్దతు తెలిపి అధిక మెజార్టీతో గెలిపించారని తెలిపారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో కూడా మరి కొద్ది రోజుల్లోనే తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవాన్ని తీసుకొచ్చి రాష్ట్రవ్యాప్తంగా తెలుగుదేశం పార్టీని బలోపేతం చేస్తామని సందర్భంగా తెలిపారు. అనంతరం ఎన్టీఆర్ వీరాభిమాని దండుగుల అశోక్ ను తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మంథని నియోజక వర్గ బాధ్యులు అంతే భాస్కరాచారి, పరకాల నియోజకవర్గ బాధ్యులు కందునూరి నరేష్, వరంగల్ పార్లమెంట్ కార్యదర్శి మాచర్ల నాగేష్, రేగొండ మండల అధ్యక్షులు గాజా శ్రీనివాస్, ఎన్టీఆర్ అభిమాని సిరిగినేని బాబురావు, బట్టుపల్లి పాల్గొన యువత రాష్ట్ర నాయకులు కురుమ లక్ష్మీనారాయణ, జిల్లా నాయకులు మనోహర్, తెలుగుదేశం పార్టీ యువత పాల్గొన్నారు.

## బాధితునికి రూ.2.50 లక్షల ఎల్‌వోసి అందజేసిన ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*



జగిత్యాల రూరల్ మండలం అనంతారం గ్రామంలో అశోక్ ప్రమాదవశాత్తు ఆక్సిడెంట్‌లో తీవ్రంగా గాయపడగా రూ.2.50 లక్షల రూపాయలు ఎల్‌వోసి అందించిన ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి.వారి నివాసంలో అనంతారం గ్రామంలో పరామర్శించారు.వెంట గ్రామ మండల నాయకులున్నారు.

## ప్రాథమిక పాఠశాలలో ఘనంగా సామూహిక అక్షరాభ్యాసం

*గణపురం జూన్ 14, ప్రభాతవార్త*

ప్రాథమిక పాఠశాలలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. వేద పండితులు గోవర్ధన్ వేణుగోపాలచార్యులు శాస్త్రవేత్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల ప్రధానోపా ధ్యాయులు దూలం కుమారస్వామి గౌడ్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా వైస్ ఎం.పి.పి విడిదినేని అశోక్ యంపిటిసి మోటపోతుల శివశంకర్, హైస్కూల్ ప్రధానోపా ధ్యాయులు దేసు సతీష్‌లు పాల్గొన్నారు. వైస్ ఎంపీపీ మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరంలో గ్రామంలోని బడి ఈడు పిల్లలందరూ ప్రభుత్వ పాఠశాలలో ప్రవేశం పొంది తమ భవిష్యత్తుకు మంచి పునాదులు వేసుకోవాలని సూచించారు. అనంతరం నోట్‌బుక్స్, పలకలు ఉచితంగా అందజేశారు. పేరెంట్స్‌తో పాటు ఉపాధ్యా యులు నరసింహమూర్తి, రాచకొండ భాస్కర్, దాసరి చంద్రమౌళి, మడిపోజు శ్రీదేవి, పరికి కోమల, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ రజితలు పాల్గొన్నారు.

## ఘనంగా చేగువేరా జయంతి వేడుకలు

*భూపాలపల్లి రూరల్, జూన్ 14, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని స్థానిక కొమురయ్య భవన్లో శుక్రవారం ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి ఆధ్వర్యంలో చేగువేరా 96వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఎఫ్ నాయకులు కేక్ కట్ చేసి వేడుకలను నిర్వహించారు. అనంతరం ఏఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి జోసఫ్ మాట్లాడుతూ పోరాట చరిత్ర కలిగిన మహోన్నత వ్యక్తి చేగువేరా అని అసమానతలు లేని సమాజం కోసం పోరాడిన విప్లవ వీరుడు అని ఉద్యమకారుని పోరాట స్ఫూర్తితో విద్యా వ్యతిరేక విధానాలపై దేశంలో ఉన్న అసమానదులపై పోరాటం చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఎఫ్ నాయకులు అనిల్, మాతంగి దిలీప్, అరవింద్ లావణ్య రాధిక రక్షిత తదితరులు పాల్గొన్నారు.

## ఊటూర్ సొసైటీ అధ్యక్షుడు ప్రదీప్‌రెడ్డి సస్పెండ్

*మానకొండూర్, ప్రభాతవార్త :*

మండల పరిధిలోని ఊటూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు ముద్దసాని ప్రదీప్‌రెడ్డిని సస్పెండ్ చేస్తూ డీసీఓ ఎస్.రామానుజచార్య శుక్రవారం నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. మానకొండూర్ మండల పరిధిలోని ఊటూరు ప్రాథమిక సహకార సంఘం అధ్యక్షుడు, సీఈవో అవినీతికి పాల్పడ్డారని గత ఆరుమాసాల క్రితం సంఘం డెరెక్టర్లు కొందరు డీసీఈఓకు ఫిర్యాదు చేశారు. డైరెక్టర్ల ఫిర్యాదు మేరకు ఊటూర్ సొసైటీలో విచారణ చేపట్టి మొదటగా సీఈవో రవీంరద్‌ను సస్పెండ్ చేశారు. అలాగే సొసైటీ అధ్యక్షుడు ప్రదీప్‌రెడ్డి అవినీతికి పాల్పడ్డాడని విచారణలో తేలడంతో చట్టప్రకారం నోటీసులు జారీ చేసి సస్పెండ్ చేస్తున్నట్లు డీసీఓ తెలిపారు. ఇదే విషయమై డీసీఓను వివరణ కోరగా ఊటూర్ సొసైటీ అధ్యక్షుడు ప్రదీప్‌రెడ్డి సస్పెండ్ అయిన విషయం నిజమేనని ఫోన్ ద్వారా తెలిపారు.

# హనుమకొండ రెడ్‌క్రాస్ బ్లడ్ సెంటర్‌కు తెలంగాణ రాష్ట్రంలో ద్వితీయ స్థానం

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:

ప్రపంచ రక్తదాత దినోత్సవం జూన్ 14 సందర్భంగా శుక్రవారం హైదరాబాద్ రాజభవన్ సాంస్కృతి కమ్యూనిటీ హాల్‌లో ముందుగా తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదాతలను అభినందించారు. అనంతరం సమాజంలో రక్తదాతలను మోటివేట్ చేసి రక్తదాన శిబిరాలను నిర్వహించే వారికి, ఉత్తమ రక్త దాతలుగా ఎంపికైన వారికి అవార్డులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ సొసటి హనుమకొండ జిల్లాకు ఆరు రాష్ట్ర అవార్డులు వరించాయి. హనుమకొండ రెడ్ క్రాస్ బ్లడ్ సెంటర్‌కు తెలంగాణ రాష్ట్రంలో ద్వితీయ స్థానం అవార్డు వరించింది. ఈ అవార్డు హనుమకొండ రెడ్ క్రాస్ రాష్ట్ర పాలకవర్గ సభ్యులు, ఈవీ శ్రీనివాసరవు అందుకున్నారు. దేశిని లక్ష్మీనారాయణ, వాకర్స్ అసోసియేషన్



ఇంటర్నేషనల్ చీఫ్ కోఆర్డినేటర్, హనుమకొండ, స్వచ్ఛందంగా రక్తదాన శిబిరాలు నిర్వహణకు గాను, కళాశాలల నుండి డా.సిహెచ్ వాహిని దేవి, డైరెక్టర్ వాగ్దేవి గ్రూప్స్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్, కళాశాలల నుండి సతీష్ చంద్ర ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్, కిట్స్ కళాశాల, వరంగల్, డోపిడిల్స్ హైస్కూల్ నర్సంపేట నుండి నరేందర్, ప్రభుత్వ సంస్థల నుండి ఆకవరం శ్రీనివాస్, ఎక్కువసార్లు రక్తదానం చేసిన రక్తదాతలు విష్ణువర్ధన్, కన్నెరాజు రాష్ట్ర అవార్డులు అందుకున్నారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీతలను రెడ్ క్రాస్ పాలకవర్గం అభినందించారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ సెక్రటరీ బుర్ర వెంకటేశం, తెలంగాణ రెడ్ క్రాస్ సొసైటి చైర్మన్ అజయ్ మిశ్రా, ప్రిన్సిపాల్ సెక్రటరి హెల్త్ మెడికల్ ఫ్యామిలీ వెల్ఫేర్ క్రిస్టినా జెడ్ చోంగ్తూ ఐఎఎస్, కమీషనర్ హెల్త్ మెడికల్, ఫ్యామిలీ వెల్ఫేర్ కర్ణన్ ఐఎఎస్, మానుకొండూరు ఎమ్మెల్యే కవ్వంపెల్లి సత్యనారాయణ, ఐఆర్‌సీఎస్ స్టేట్ జనరల్ సెక్రటరి కే.మదన్‌మోహన్‌రావు, బొద్దిరెడ్డి సతీష్‌రెడ్డి, ఓఎస్ రెడ్డి, ఎం. రమేష్, జిల్లా చైర్మన్లు, కన్వీనర్లు, రాష్ట్ర పాలకమండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




## ఎంపీ కడియం కావ్యను కలిసిన యూత్ కాంగ్రెస్ నాయకులు

పర్వతగిరి, జూన్ 14, ప్రభాతవార్త



వరంగల్ పార్లమెంట్ ఎంపీ డాక్టర్ కడియం కావ్యని శుక్రవారం వారి స్వగృహంలో కలిసి పార్లమెంట్ ఎన్నికల్లో ఘన విజయం సాధించినందున వారికి పూల బొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలిపి యూత్ నాయకురాలిగా యూత్ కాంగ్రెస్ నాయకులకు తమ సహాయ సహకారాలు అందించాలని యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కందికట్ల అనిల్, జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పుల్లూరి దిలీప్ గౌడ్ వారిని కోరారు.వారి వెంట యువజన కాంగ్రెస్ కార్యదర్శి బొక్కల ప్రమోద్, మండల నాయకులు రాజేష్, వంశీ పాల్గొన్నారు.

## రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ఘనంగా రక్తదాన దినోత్సవం

ప్రభాతవార్త-సుబేదారి:



హనుమకొండ సుబేదారిలోని రెడ్ క్రాస్ భవన్‌లో ప్రపంచ రక్తదాత దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ సిక్తాపట్నాయక్ పాల్గొని రెడ్ క్రాస్ సొసైటిలోని జనరిక్ మందుల షాపు, తలసేమియా సెంటర్లను సందర్శించి తలసేమియాతో బాధపడుతున్న పిల్లలతో మాట్లాడి వారికి పండ్లను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ కార్యవర్గ సభ్యుడు డాక్టర్ విజయ్‌చందర్‌రెడ్డి, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్-2 డిపోలో ఎంపాయిస్ యూనియన్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ప్రభాతవార్త- బాలసముద్రం:



టీజీఎస్ ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ 11వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు వరంగల్-2 డిపో కమిటీ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని యూనియన్ నాయకులు డిపోలోని కార్మికులకు పండ్లు పంపిణి చేశారు. రాష్ట్ర కార్యదర్శి వీకే స్వామి, రీజియన్ కార్యదర్శి మాటూరి శ్రీనివాస్, మాటూరి శ్రీనివాస్, డిపో అధ్యక్ష కార్యదర్శులు వేమునూరి బుచ్చ్యా, పసునూరి రవీందర్, వరంగల్ వన్ డిపో అధ్యక్ష కార్యదర్శులు, జి.అశోక్, బి.ఎల్లయ్య, కార్మికులు పాల్గొన్నారు.

## టీజీ ఐసెట్-2024 ఫలితాలు విడుదల

ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 14 ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన టీజీ ఐసెట్ -2024 ఫలితాలను హైదరాబాద్‌లో తెలంగాణ ఉన్నత విద్యామండలి చైర్మన్ ఆచార్య లింబాద్రి కేయూ వైస్‌ఛాన్సలర్ వాకాటి కరుణ ఐఎఎస్, వైస్ చైర్మన్లు ఆచార్య వెంకటరమణ, ఆచార్య మహమూద్, ఆచార్య శ్రీరామ్ వెంకటేశ్, కేయూ రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి, టీజీ ఐసెట్ కన్వీనర్ ఆచార్య ఎస్.నరసింహచారి శుక్రవారం విడుదల చేశారు. 2024-25 అకాడమిక్ సంవత్సరానికి గాను ఎంబీఏ, ఎంసీఏ ప్రవేశాలకు అర్హత పరీక్షను కేయూ ఆధ్వర్యంలో నిర్వహించారు. టీజీ ఐసెట్ పరీక్షకు 86,156మంది విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేసుకోగా వారిలో 77,942మంది పరీక్షకు హాజరైనారు. హాజరైన వారిలో 71,647మంది విద్యార్థులు అర్హత సాధించారని ఐసెట్ కన్వీనర్ ఆచార్య ఎస్.నరసింహాచారి తెలిపారు. ఈ కార్యక్రమంలో కేయూ ఆచార్యులు ఆచార్య రాజేందర్, ఆచార్య అమరవేణి తదితరులు పాల్గొన్నారు.

## సామ్రాజ్య వాదుల గుండెల్లో వణుకు పుట్టించిన విప్లవ శిఖరం చేగువేర

-ఏఐఎస్ఎఫ్ హన్మకొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఊట్కూరి ప్రణీత్ గౌడ్,భాషాబోయిన సంతోష్

ప్రభాతవార్త ప్రతినిధి-హన్మకొండ:



సామ్రాజ్యవాదుల గుండెల్లో దడ పుట్టించిన విప్లవ ధృవతార చేగువేరా అని, ఆయన ఉద్యమ పోరాట స్ఫూర్తితో నేటి విద్య, ఉపాధి, ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న పాలకులపై ఉద్యమించాలని ఏఐఎస్ఎఫ్ హన్మకొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఊట్కూరి ప్రణీత్ గౌడ్,భాషాబోయిన సంతోష్ అన్నారు.శుక్రవారం ఏఐఎస్ఎఫ్ హన్మకొండ జిల్లా సమితి ఆధ్వర్యంలో బాలసముద్రంలోని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యాలయంలో చేగువేరా 96వ జయంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించారు.అనంతరం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ 1928 జూన్ 14న అర్జెంటీనాలో జన్మించిన చేగువేరా వైద్య,ఇంజనీరింగ్ విద్యలను అభ్యసించి ఆనాటి కాలంలో లాటిన్ అమెరికా సామ్రాజ్య వాదం ప్రజలపై చేస్తున్న దుశ్చర్యలకు వ్యతిరేకంగా పోరాటం స్వాతంత్ర్య రావడం ముఖ్య పాత్ర పోషించి ఆ దేశానికి మంత్రి అయ్యారని,బొలివియా దేశం స్వాతంత్ర్య కోసం క్యూబాలో మంత్రి పదవిని త్యాగం చేసి బొలివియా దేశం కోసం అమెరికా సామ్రాజ్యపై అసమాన పోరాటం చేశారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల చరణ్, కుక్కల కుమార్, జిల్లా సహాయ కార్యదర్శి కసరబోయిన రవితేజ, జిల్లా సమితి సభ్యులు కుంటి పవన్, శ్రీపతి వినయ్, రాజు, రమేష్, అనిల్, సునీల్‌లు పాల్గొన్నారు.

## నేడు కేయూలో ఇండస్ట్రియల్ ట్రైనింగ్ ప్రోగ్రాం ముగింపు

ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 14 ప్రభాతవార్త :

కేయూ లో ప్రభు త్వ పాలిటెక్నిక్ భౌతిక శాస్త్రం, ఇంగ్లీష్, రసాయన శాస్త్రం, గణిత శాస్త్ర అధ్యా పకు లకు నిర్వహి స్తు న్న మూడువారాల ఇండస్ట్రియల్ ట్రైనింగ్ ప్రోగ్రాం ముగింపు కార్యక్రమం 15వ తేదీ మధ్యాహ్నం విశ్వవిద్యాలయ గణిత శాస్త్ర విభాగ సెమినార్ హాల్‌లో నిర్వహిస్తున్నట్లు క్యాంపస్ కళాశాల ప్రిన్సిపాల్, ముగింపు కార్యక్రమ అధ్యక్షులు ఆచార్య బి.సురేష్‌లాల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైస్‌ఛాన్సలర్ ఇన్‌చార్జి వాకాటి కరుణ ఐఎఎస్ హాజరవుతున్నారని, అతిథులుగా రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి, రసాయన శాస్త్ర విభాగ అధిపతి ఆచార్య టి.సవితా జ్యోత్స్న, ఇంగ్లీష్ విభాగ అధిపతి డాక్టర్ బి.దీపాజ్యోతి, ఫిజిక్స్ విభాగ అధిపతి డాక్టర్ జి.మంజుల, గణితశాస్త్ర విభాగ అధిపతి డాక్టర్ ఆర్.భార్గవి శర్మ ఉన్నారని తెలిపారు.

## కడియం శ్రీహరిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎంపిడిఓ

పర్వతగిరి, జూన్ 14, ప్రభాతవార్త



నూతనంగా ఎన్నిక కాబడిని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావని మరియు స్టేషన్ ఘన్‌పూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరిని శుక్రవారం పర్వతగిరి ఎంపిడిఓ యం.శంకర్ నాయక్, ఎంపిఓ పాక శ్రీనివాస్, ఏపిఓ సుశీల్ కుమార్, సూపరిడెంటెడ్ అయేషా పర్వీన్,పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ మరియు కార్యాలయ సిబ్బంది రాంప్రసాద్‌లు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## గురుకుల విద్యార్థులకు నాణ్యమైన విద్య భోజనం అందించాలి

- ఏబీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:



జిల్లాలో గురుకుల హాస్టల్స్‌లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు నాణ్యమైన భోనం ఏర్పాటు చేయాలని ఏబీఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆర్సీవో విద్యారాణికి వినతిపత్రం అనంతరం జిల్లా అధ్యక్షులు మంద నరేష్ మాట్లాడుతూ హాస్టల్‌లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం విద్య అందించకుండా విద్యార్థులకు సరైన వసుతులు కల్పించడంలో అధికారులు విఫలం అయ్యారని మంద నరేష్ అన్నారు. ఎప్పటికప్పుడు హాస్టల్స్‌ని సందర్శించి విద్యార్థుల సమస్యలను అధికారులు, ప్రజాప్రతినిధులు తెలుసుకొని వారి సమస్యలు పరిష్కరించాలని మంద నరేష్ అన్నారు. అదేవిధంగా గురుకుల హాస్టల్స్‌లో టెండర్‌లు వేసిన టెండర్ దారులు విద్యార్థులకు అందుబాటులో ఉండకుండా అన్యాయం చేస్తున్నారని అలాంటి వారిని గుర్తించి వారి టెండర్స్‌నీ బ్లాక్ లీస్ట్‌లో పెట్టాలని అన్నారు. విద్యార్థులకు అన్యాయం చేస్తే జిల్లాలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏబీఎస్ఎఫ్ నాయకులు దార సురేష్, ఇప్ప భరత్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాజెక్టులలకు భూసేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలి

## అధికారుల సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ ఆదేశాలు

*ఖమ్మం, జూన్ 14, ప్రభాతవార్త:*

జిల్లాలో చేపడుతున్న వివిధ ప్రాజెక్టులకు సంబంధించి భూసేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ అన్నారు.శుక్రవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లాలో చేపట్టిన రైల్వే,జాతీయ రహదారులు,నీటి పారుదల ప్రాజెక్టుల భూసేకరణ పురోగతిపై అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాజెక్టులకు సంబంధించి వాస్తవ అవసరం మేరకు భూసేకరణ చేపట్టాలన్నారు. మూడో రైల్వేలైన్‌కు సంబంధించి జిల్లాలో 59.17హెక్టార్ల భూసేకరణ జరపాల్సి ఉండగా 54.28 హెక్టార్లకు అవార్డ్ పాస్ చేసి, భూమిని స్వాదీనం చేసుకొని, రైల్వేలకు అప్పగించినట్లు తెలిపారు. మిగులు 4.11 హెక్టార్లకు గాను చర్యలు వేగవంతం చేసి మూడో లైన్ పనులు వేగవంతం అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. డోర్నకల్ జంక్షన్, భద్రాచలం రోడ్ జంక్షన్‌ల మద్య రైల్వే డంబ్లింగ్ లైన్ ప్రాజెక్టుకు సంబంధించి సింగరేణి మండలం కమలాపురం,పోచారం, సింగరేణి కారేపల్లి, కోమట్లగూడెం, రేలకాయలపల్లి గ్రామాల్లో 57.045ఎకరాల భూసేకరణకు గాను జెఎంఎస్ సర్వే ప్రక్రియ చేపట్టి పిఎన్ పబ్లిస్ చేయాలన్నారు. రఘునాథపాలెం మండలం పాపటపల్లి చింతకాని



మండలం బస్వాపురం, నాగులవంచ, పాతర్లపాడు, ఎర్రుపాలెం మండలం, ఎర్రుపాలెం వద్ద రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణాలకు భూసేకరణ ప్రక్రియ పూర్తి చేసి, రైల్వేలకు అప్పగించాలన్నారు.ఖమ్మం దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే ప్యాకేజి-1 కొరకు జిల్లాలో 548.08 ఎకరాల భూసేకరణకు గాను, 507.2925 ఎకరాలకు ఆవార్డ్ పాస్‌కాగా, రూ.144.84కోట్లు భూమి కోల్పోయిన రైతుల ఖాతాలకు జమచేసినట్లు ఆయన అన్నారు. ఇంకనూ 40.1875ఎకరాలకు సంబంధించి భూసేకరణ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఇదే ప్రాజెక్ట్ ప్యాకేజి-2 క్రింద 424.19 ఎకరాల భూ సేకరణ అవసరం కాగా 407.0450ఎకరాలకు ఆవార్డ్ పాస్ చేసి, ఇప్పటివరకు రూ.98.34కోట్లు పరిహారం చెల్లించినట్లు ఇంకనూ 17.1450 ఎకరాల భూసేకరణ ప్రక్రియ పూర్తి చేయాల్సి ఉందన్నారు. ఖమ్మం దేవరపల్లి గ్రీన్‌ఫీల్డ్ నేషనల్ హైవే ప్యాకేజి 3 క్రింద 383.3325 ఎకరాల భూసేకరణకు గాను 371.1200ఎకరాలకు ఆవార్డ్ పాస్ చేసి, రైతుల ఖాతాలలో రూ.88.94కోట్ల పరిహారం జమచేశామన్నారు. మిగులు 12.2125 ఎకరాల భూసేకరణ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.



సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు (పాలేరు లింక్ కెనాల్ ) క్రింద ఏన్కూరు, కామేపల్లి, సింగరేణి, తిరుమలాయపాలెం, కూసుమంచి మండలాల్లో 1717.34ఎకరాల భూసేకరణకుగానూ 1569.39ఎకరాలకు ఆవార్డ్ పాస్ చేసి,ఇప్పటివరకు భూ పరిహారం క్రింద రూ.93.39కోట్లు, నిర్మాణాల పరిహారం క్రింద రూ.7.30కోట్లు విడుదల అయినట్లు ఆయన తెలిపారు. సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ (సత్తుపల్లి ట్రంక్ కెనాల్) క్రింద 330.15ఎకరాల భూసేకరణకు గాను 325.30ఎకరాలకు ఆవార్డ్ పాస్ చేసి, రూ.19.59కోట్లు పరిహారం క్రింద ఇప్పటికి విడుదల చేసినట్లు ఆయన అన్నారు. ఏన్కూరు వద్ద 18ఎల్ కెనాల్, బుగ్గవాగు ప్రాజెక్టుల భూసేకరణ వేగవంతం చేయాలన్నారు. మున్నేరు రిటైనింగ్‌వాల్ కొరకు 190.16ఎకరాల భూసేకరణ ప్రక్రియ క్షేత్రస్థాయి తనిఖీలు చేసి పూర్తి చేయాలన్నారు. జిల్లాలో ఆయిల్ పామ్ ఇండస్ట్రీ రోడ్ల విస్తరణ, ఆర్‌యుబి,గోడౌన్ల నిర్మాణం, సింగరేణి కాలరీస్ కంపెనీకి సంబంధించి జెవిఆర్, ఓసిపి కిష్టారం ఓసిపి ప్రాజెక్టులకు కావాల్సిన భూసేకరణ పనుల్లో వేగం పెంచి,జాయింట్ సర్వేలు పూర్తిచేసి ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ప్రాజెక్టుల పూర్తితో రవాణా, సాగునీటి వ్యవస్థ బలపడి,జిల్లా అభివృద్ధి పథంలో పయనిస్తోందని, అభివృద్ధికి సహకరించాలని కలెక్టర్ అన్నారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ డి.మధుసూదన్ నాయక్, ఆర్డీవోలు జి.గణేష్, ఎల్.రాజేందర్, సర్వేఅండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి శ్రీనివాసులు, మైనింగ్ ఏడి సాయినాథ్, జాతీయ రహదారులు, రోడ్లు భవనాల ఇరిగేషన్, మున్సిపల్ రైల్వేశాఖల అధికారులు, జిల్లాలోని తహశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# రథయాత్ర మహోత్సవానికి మంత్రి తుమ్మలకు ఆహ్వానం

*ఖమ్మం కల్చరల్, జూన్ 14, ప్రభాతవార్త:*

ఇస్కాన్ ఖమ్మం ఆధ్వర్యంలో జులై10న బుధవారం రోజున అంగరంగ వైభవంగా శ్రీజగన్నాథ్ రథయాత్ర మహామహోత్సవం నిర్వహిస్తుండగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హాజరుకావాలని జగన్నాథ భక్త బృందం సభ్యులు కోరారు. ఇందుకోసం మంత్రి తుమ్మలకు ఆహ్వానం అందించారు. 10వ తేదిన మధ్యాహ్నం 12.00గంటలకు వర్తక సంఘం నుండి మొదలై వైరా రోడ్ మీదుగా రోటరినగర్ రాజరాజేశ్వరి దేవస్థానం ఫంక్షన్‌హాల్ నందు సాయంత్రం 6గంటలకు ముగియనున్నదన్నారు. సాయంత్రం 6 నుండి 8గంటల వరకు భజనలు, శ్రీజగన్నాద్‌లీల కథ, మహారతిమహాప్రసాద వితరణ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇస్కాన్ బృందం ఖమ్మం అక్షయ పాత్ర ఆధ్వర్యంలో రోగులు,పేదలు, రైతులు, మార్కెట్ హమాలీలు, వివిధ పనుల నిమిత్తం ఖమ్మం వచ్చిన వారికి అక్షయపాత్ర ఆధ్వర్యంలో వరంగల్ నుండి



తీసుకొచ్చి బోజనం అందిస్తున్నారు. ఈ క్రమంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ ఇబ్బందులు తెలిసిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఖమ్మంలో కిచెన్‌షెడ్ ఏర్పాటు చేసి బోజనం తయారు చేసి వివిద వర్గాల వారికి అందించేలా చూడాలని కోరారు. ప్రభుత్వం తరుపున ఇస్కాన్ బృందానికి కావాల్సిన సౌకర్యాలు కల్పిస్తానని హామీ ఇచ్చారు.

## జలాంజనేయ స్వామి ఆధ్వర్యంలో మంత్రి తుమ్మల ప్రత్యేకపూజలు



*ఖమ్మం కల్చరల్,జూన్ 14, ప్రభాతవార్త:*

ఖమ్మం వైరారోడ్‌లోని జలాంజనేయస్వామి ఆలయ స్వర్ణోత్సవాలలో భాగంగా శుక్రవారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన తెలంగాన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మంత్రి తుమ్మలను ఆలయం మర్యాదలతో ఆలయంలోకి తోడుకొని వచ్చారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల రాష్ట్ర ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఆంజనేయస్వామిని వేడుకున్నారు. మంత్రితోపాటు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## రేపు ప్రాంతీయ మహాసభకు తరలిరండి

*రఘునాథపాలెం, జూన్ 14, ప్రభాతవార్త:*

ఈనెల 16వతేదిన నిర్వహించ తలపెట్టిన ప్రాంతీయ మహాసభకు తరలిరావాలని ప్రగతిశీల భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఎర్రబోయిన వెంకన్న పిలుపునిచ్చారు. ఈ మేరకు రఘునాథపాలెంలో మహాసభ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ మహాసభల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని సూచించారు. ఖమ్మంలోని రాంనరసయ్య కేంద్రంలో సోమవారం జరిగే ప్రాంతీయ మహాసభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నారాయణశంకర్, వెంకట్ నాగేశ్వరరావు, బోడ లాలు, రాము తదితరులు పాల్గొన్నారు.

# ఊట్కూర్‌లో నూతన మందిర ప్రతిష్ఠ ఆరాధన

## పాస్టర్లకు సన్మానం

*కామేపల్లి, జూన్ 14 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం ఊట్కూరు గ్రామంలో ఇమ్మానుయేల్ నూతన మందిరం ప్రతిష్ట సందర్భంగా ఆరాధన ను శుక్రవారం సాంప్రదాయబద్దంగా అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.కామేపల్లి, ఖమ్మం పాస్టర్స్ ఫెలోషిప్ సహకారంతో,సంఘ పెద్దలు, విశ్వాసులు, గ్రామస్తుల భాగస్వామ్యంతో ఆరాధన నిర్వహించారు. ఈ సందర్భంగా





ఇమ్మానుయేల్ మినిస్ట్రీస్ ఖమ్మంకు చెందిన రెవ.ఎన్ విజయరాజు పాల్గొని క్రీస్తు సందేశాన్నిచ్చారు.పాస్టర్ పవన్‌పాల్ సారథ్యంలో నిర్వహించారు.మందిరం ప్రారంభోత్సవంను పురస్కరించుకుని స్థానిక సేవకులను ఫాస్టర్ ఫెలోషివ్, ముచ్చర్ల మాజీ సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ తదితరులు సన్మానించి వారి సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో పాస్టర్లు, సంఘపెద్దలు,విశ్వాసులు, పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ నీటి సరఫరాపై ఇంటింటి సర్వే

**పెన్‌పహాడ్,14జూన్,ప్రభాతవార్త:**
మండలంలోని మిషన్ భగీరథ పథకం ద్వారా త్రాగునీరు సరఫరాపై గ్రామాలలో ఇంటింటికీ వెళ్లి సర్వే నిర్వహిస్తున్నట్లు ఎంపిఓ నరేష్ తెలిపారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహిస్తున్న సర్వేని పరిశీలించి మాట్లాడారు. ఇంటింటి నల్లా కనెక్షన్, మిషన్ భగీరథ నీటి సరఫరా, నీళ్లు సరిపోతున్నాయాలేదా తదితర వివరాలను సేకరించి సర్వే చేస్తున్న అధికారులు ఇంటి యజమానితో మాట్లాడుతూ ఫోటోలు తీస్తూ వివరాలు నమోదు చేశారని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ ప్రత్యేక అధికారి కృష్ణ సందీప్ మాట్లాడుతూ గ్రామాల్లో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ఉండటానికి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మిషన్ భగీరథ పథకం ద్వారా త్రాగునీటి సర్వేను ముమ్మరంగా చేపట్టడం జరిగిందన్నారు. ఈ నమోదు కార్యక్రమాన్ని ఈ నెల 19వ తేదీలోపు పూర్తి చేయాలని



ఉన్నతాధికారులు వారికి ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విబికెలు మమత, సరిత, కారోబార్ శ్రవణ్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపై అవగాహన ర్యాలీ

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి
## డాక్టర్ స్రవంతి

**పెన్‌పహాడ్,14జూన్,ప్రభాతవార్త:**
వర్షాకాలం సమీపించినందున సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూర్యాపేట జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆదేశాల మేరకు స్థానిక ప్రాథమిక కేంద్రం సిబ్బంది ఆధ్వర్యంలో శుక్రవారం ఫ్రైడే డ్రైడే సందర్భంగా మండల కేంద్రంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ స్రవంతి మాట్లాడుతూ వర్షాకాలంలో వచ్చే వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండాలని, తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, దోమలు , ఈగలు వ్యాప్తి చెందకుండా ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టాలన్నారు. డెంగ్యూ , మలేరియా లాంటి వ్యాధులు దోమల ద్వారా వ్యాప్తిస్తాయని, నీటి నిల్వలు లేకుండా చూడాలని, బ్లీచింగ్ పౌడర్‌ను ఉపయోగించి వ్యాధులబారిన పడకుండా చూసుకోవాలన్నారు. గ్రామాలలో ప్రజలకు అంటువ్యాధులపై అధికారులు అవగాహన కల్పించాలని కోరారు. ఈ




కార్యక్రమంలో ఎంపిఓ నరేష్, గ్రామ ప్రత్యేక అధికారి కృష్ణ సందీప్, పంచాయతీ కార్యదర్శి శివానాయక్, సూపర్వైజర్ సైదులు, హెల్త్ అసిస్టెంట్ వెంకటరమణ, ఏఎన్ఎంలు దుర్గ భావాని, వీరమ్మ, అంగన్వాడీలు ఊర్మిళ, విజయ, ఆశా కార్యకర్తలు కవిత, వెంకటరమణ, గ్రామపంచాయతీ సిబ్బంది శ్రావణ్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు పంపిణీ

**మఠంపల్లి జూన్ 14 ప్రభాతవార్త**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత ్మకంగా చేపట్టిన బడి బాట కార్య క్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని పెదవీడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల విద్యాధికారి పానుగోడు చ త్రునాయక్ ఆధ్వర్యంలో మండల స్థాయి విద్యా సంవత్స ర ప్రారంభ వేడుకలను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతి థులుగా తహసిల్దార్ మంగ రాథోడ్, ఎంపిడివో జానకిరాములు హాజరయ్యారు. వారితో కలిసి విద్యార్థులకు పాఠ ్య పుస్తకాలు, ఏకరూప దుస్తులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు కార్పోరేట్ సూళ్ల మాదిరిగానే అన్ని వసతులు కల్పిస్తున్నారని వా టిని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులు చదువులో రాణించి జీవితంలో ఉన్నత స్థానాలకు రావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మండల నోడల్ అధి కారి వేణుగోపాల్, అల్లీపురం కాంప్లెక్స్



ప్రధానోపాధ్యాయడు శేషిరెడ్డి, ఏపిఎం సౌజన్య, ప్రధానోపాద్యాయులు పివి. దుర్గాప్రసాద్, చంద్రశేఖర్, వివిధ పాఠశాలల ప్రదానోపాద్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొనా ్నరు.

# ఉపాధి హామీ పథకం పరిరక్షణకు ఉద్యమ బాట

## -వ్య.కా.సం జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ

**నేరేడుచర్ల జూన్ 14 ప్రభాతవార్త**
కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఉపాది హామీ పథకానికి నిధుల కోత విధిస్తూ నిరీ ర్వ్యం చేయాలని ప్రయత్నిస్తుందని, ఉపాధి హామీ చట్టం పరిరక్షణకు ఉద్యమబాటచేపడతామని వ్య.కా. సంఘం సూరా ్యపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయనాయుడు అన్నారు. శుక్రవారం బోడల్‌దిన్న గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించి కూలీలతో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని కావాలనే నిర్వీర్యం చేసు ్తందని, ఉపాధి హామీ పథకం నిదులకోత విధించి ఉపాధి కూలీలకు ఉపాది పథకాన్ని దూరం చేస్తున్నారని ఆరోపించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కోపం వచ్చినప్పుడల్లా ఉపాధి హామీ పథకాని ్నఎత్తివేస్తామని అంటున్నాడని, గ్రామాల్లో ఉన్న బిజెపి నేతలు కూడా అదేమాట అంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎట్టి పరిస్థితుల్లో ఈ పథకం రద్దు కాకుండా పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఉపాది కార్మికులకు పనిదినాలు 200 రోజులకు పెంచాలని, కూలీ రేట్లు రూ. 600లు పెంచాలని, ఫే స్లిప్ గతంలో ఇచ్ ్చన విధంగా ఇపుడు కూడా ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ ్యక్షుడు రావుల సత్యం , మండల సిపిఐ కార్యదర్శి యల్లబోయినసింహాద్రి, పట్టణ సిపిఐ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.



## అమ్మ ఆదర్శ కమిటి
# పనుల సమీక్ష

**నూతనకల్,14జూన్,ప్రభాతవార్త:**



అమ్మ ఆదర్శ కమిటీల ఆధ్వర్యంలో చేపట్టిన పనులు సకాలంలో పూర్తి చేయాలని సిఈవో అప్పారావు అన్నారు. శుక్రవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పనులను ఆయన పర్యవేక్షించి మాట్లాడారు. అదేవిదంగా ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి నేడు ఉదయం 10 గంటలకు పాఠశాలను సందర్శించి విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్‌పుస్తకాలు, ఉచిత యూనిఫాంలు అందించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో డిఆర్‌డివో మదుసూదన్‌రాజు, జిల్లా విద్యాధికారి అశోక్, మండల రెవెన్యూ అధికారి శ్రీనివాసరావు, మండల అభివృద్ధి అధికారి సునీత, ఎంఈవో రాములు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# నేడు మంత్రి
# కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి రాక

**నూతనకల్,14జూన్,ప్రభాతవార్త:**
నేడు రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మండల కేంద్రానికి విచ్చేయనున్నట్లు తుంగతుర్తి మా ర్కెట్ కమిటి చైర్మన్ తీగల గిరిధర్‌రెడ్డి తెలిపారు. శనివారం మండల కేంద్రంలో ప్రొఫెసర్ జయ శంకర్ బడిబాట కార ్యక్రమంలో భాగంగా రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పాఠ్య పు స్తకాలు, నోట్‌బుక్స్, ఉచిత యూ నిఫాంలు అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి



భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామేల్ హాజరవుతున్నారని వారు తెలిపారు. కాంగ్రెస్‌పార్టీ ప్రజా ప్రతినిధులు, ముఖ్య కార్యకర్తలు, నాయకులు, తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## లచ్చిమల్ల సైదులు మృతిపట్ల కాంగ్రెస్
# నాయకుల సంతాపం

**పెన్‌పహాడ్,14జూన్,ప్రభాతవార్త:**
మండల పరిధిలోని చీరాల గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాద్యాయుడు లచ్చిమల్ల వెంకన్న తండ్రి లచ్చిమల్ల సైదులు గత కొన్ని రోజుల క్రితం మృతి చెందగా, ఆయన మృతిపట్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు , గ్రామశాఖ అధ్యక్షులు యడ్ల వెంకట్‌రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. సైదులు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని శ్రద్ధాంజలి ఘటించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. పరామర్శించినవారిలో మాజి వార్డు సభ్యులు చింత రాంబాబు, పరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, లకమల్ల కృష్ణ, కామల్ల రాములు, కామల్ల వీరయ్య, లకమల్ల సోమయ్య, పోతురాజు గోపయ్య, తదితరులు ఉన్నారు.



# మైనర్లకు వాహనాలు, ర్యాష్ డ్రైవింగ్‌లు

**మొదటి పేజి తరువాయి :**

పరకాల పట్టణంలో నెంబర్‌లేని వాహనాలే అధికం.అందులో 75శాతం వాహనాలను డ్రైవింగ్ చేసేది మైనర్లే.వాళ్ల అతివేగంతో రాష్ డ్రైవింగ్ చేస్తూ ప్రమాదాలకు కారకులవుతున్నారు.కొన్ని సంఘటనల్లో అదుపు తప్పి పడిపోయి తమ ప్రమాదాలకు తామే కారకులవుతున్నారు. ర్యాష్ డ్రైవింగ్ వల్ల రోడ్డు ప్రక్కన వెళ్తున్న వారిని లేదా నిలబడిన వారి మీద నుంచి నడుపుతూ ఆక్సిడెంట్‌కు బాధ్యులవుతున్నారు.మైనార్టీ తీరని వారికి తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వకూడదని నిషేధాజ్ఞలు ఉన్న ఇక్కడ అమలు చేసే వారు లేరు.మైనర్లకు వాహనాలు ఇచ్చినట్లయితే రూ.25వేల జరిమానా, జైలు శిక్ష ఉంటుందని తల్లిదండ్రులకు ప్రభుత్వం హెచ్చరికలు జారీ చేసింది. అయినా పరకాలలో కూరగాయల మార్కెట్‌కు వెళ్లడానికి మైనర్‌లే వాహనాలను నడుపు తున్నారు. అలాగే పాఠశాలలో చదివే పిల్లలను తీసుకువెళ్లడం, తీసుకురావడానికి మైనర్‌లే. అలాగే ఉద్యోగాలకు వెళ్లే వారిని బస్ స్టేషన్ వరకు చేర్చడానికి మైనర్‌లే వాహ నాలు నడుపుతున్నారు.ఇంత తతంగరం జరుగు తున్నా పనిచేయని సీసీ కెమెరాలు ముందు ఏసి గదుల్లో ఫిదా తీరుతూ ఉండడం వారి విధి నిర్వహణ. పరకాలలో అనునిత్యం రహదారులన్నీ రద్దీగా ఉంటాయి.ఇక్కడ ట్రాఫిక్ నియంత్రణ ఉండదు. అంత రద్దీలోనూ మైనర్‌లు తమ వాహ నాలను అతివేగంతో నడపడం గమనార్హం.అయినా ఇదంతా పోలీసులకు అసలు పట్టదు.ప్రధాన రోడ్డుపై వేళ్లే క్రమంలో పలువురు మైనర్ బాలురులు తమ ద్విచక్ర వాహనాలను అతి వేగంగా పెద్ద శబ్దాలతో నడుపుతూ బాలికలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. తల్లి దండ్రులు మైనర్లకు ద్విచక్ర వాహనాలు ఇవ్వకూడదని పోలీసులు హెచ్చ రికలు జారీ చేస్తున్న వారి ఆదేశాలను బేఖాతర్ చేస్తూ ద్విచక్ర వాహనాలను అందించ డమేంటని పలువురు చూపరులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మైనర్లు ద్విచక్ర వాహనం నడపటం చట్టారీత్యా నేరమైన సంబంధిత అధికారులు చూసిచూడనట్టు వ్యవహరించడం వల్లే అతి వేగంగా వాహనాలు నడుపుతూ విద్యార్థినిలను భయాందోళనకు గురి చేస్తు న్నారని, ఇప్పటికైన సంబంధిత అధికారులు అతి వేగంగా వాహనాలు నడుపుతూ విద్యార్థినిలను భయాందోళనకు గురి చేస్తున్న మైనర్లపై ప్రత్యేక దృష్టి సారించి చట్టపరమైన చర్యలు చేపట్టాలని విద్యార్థినిల తల్లిదండ్రులు విజ్ఞప్తి చేస్తున్నారు.





**రాణా ముందే ఆక్సిడెంట్...**

పరకాల పోలీస్ స్టేషన్ ముందే శుక్రవారం ఉదయం ఆక్సిడెంట్ జరిగింది.జయశంకర్ భూపాలపల్లి జిల్లా చెలుపూర్ గ్రామానికి చెందిన హర్షిత్ రావును హన్మకొండలోని ఓ ప్రైవేట్ హాస్టల్‌లో చేర్పించి తిరిగి తన తల్లితో కలిసి వెళుతున్న క్రమంలో పెన్నుల కోసం పరకాల పోలీస్ స్టేషన్ ఎదుట ఉన్న ఒక బుక్స్ సెంటర్‌లో కొనుగోలు చేసేందుకు రోడ్డు దాటుతున్న క్రమంలో బాలుడిని ద్విచక్ర వాహనం నడుపుతున్న మైనర్ ఢీ కొట్టి పరార య్యాడు.ఆ ద్విచక్ర వాహనానికి నెంబర్ లేకపోవడం గమనార్హం. అక్కడ ఉన్న కొందరు వెంబడించినప్పటికీ ర్యాష్ డ్రైవింగ్‌తో తప్పించుకు పోయాడు.ఈ సంఘటనలో ఆ బాలుడి కాలు చేయి విరిగింది.తలకు తీవ్ర గాయం అయింది.స్థానికులు అతని బంధువులు వెంటనే చికిత్స నిమిత్తం ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు.

# ఎన్‌ఎంఎంఎస్ స్కాలర్‌షిప్ పరీక్షలో ప్రభుత్వ విద్యార్థుల ప్రతిభ

**నర్సంపేట, ప్రభాతవార్త**

స్థానిక నర్సంపేట జిల్లా ప్రజాపరిషత్ బాలికల ఉన్నత పాఠశాల యందు ప్రధానోపాధ్యాయులు పోడెం కాంతరావు ప్రభుత్వం 2023 డిసెంబర్లో నిర్వహించిన ఎన్ఎంఎంఎస్ పరీక్షల్లో 8వ తరగతి విద్యార్థులు ఉత్తీర్ణత పొందిన ఇద్దరు బాలికలను మేరి హెప్సిబా పోలు దాసరి సిరివెన్నెలను మెమొంట పుష్పగుచ్ఛాలతో పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయిని ఉపాధ్యాయుల సమక్షంలో అభినందించారు. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ప్రభుత్వం నిర్వహించిన ఎన్ఎంఎంఎస్ స్కాలర్షిప్ పరీక్షల్లో గత 2023 డిసెంబర్లో నర్సంపేట మండలంలో అన్ని ప్రభుత్వ పాఠశాల నుండి 8వ తరగతి చదువుతున్న విద్యార్థులు మాత్రమే ఆన్లైన్ ద్వారా పరీక్షల్లో అర్హులై ఉత్తీర్ణత భాగంలో మా బాలికల పాఠశాల నుండి ఇద్దరు విద్యార్థినీలు ఉత్తీర్ణత పొందినందుకు అభినందిస్తు సహ కరించిన ఉపాధ్యాయులను ప్రోత్సహించారు. ఇలాంటి ఉత్తీర్ణత పొందిన విద్యార్థులకు ప్రభుత్వం ప్రతి నెల 1000 రూపాయల చొప్పున సంవత్స రానికి 12వేల చొప్పున ఇంటర్మీడియట్ చదువుల వరకు స్కాలర్షిప్ రూపంలో ఎస్‌బిఐ బ్యాంకు ద్వారా విద్యార్థుల అకౌంట్లోకి నేరుగా ప్రభుత్వం పంపించడం జరుగుతుందని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో ప్రధానో పాధ్యా యులు పోడెం కాంతరావు, వి.అరుణకుమారి, రాజేషన, శౌరి అసంతీన, రాణి, సురేష్‌కుమార్, రాజమౌళి, రాధిక, రమేష్, స్వరూప, సుజాత, రవి, రవీందర్, రవీందర్‌రెడ్డి, భాస్కర్, పీడీ స్వామి, సుమన్, ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, కన్నయ్యలు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి

## వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు

**ఐనవోలు,జూన్14,ప్రభాతవార్త**

కార్పొరేట్ పాఠశాలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కృషి చేస్తుందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు అన్నారు.శుక్రవారం మండలంలోని కక్కిరాలపల్లి గ్రామంలో గల జడ్పీహెచ్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ అధ్యక్షతన నిర్వహించిన ప్రొ.జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు పుస్తకాలు,దుస్తువుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు హాజరై దుస్తువులు, పుస్తకాలు విద్యార్థులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో ఆ దిశగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళ్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాల్లో మాత్రమే అర్హత,అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ఉంటా రన్న విషయాన్ని ప్రజలకు నచ్చజెప్పి పిల్లలను ప్రభుత్వ బడిబాట పట్టించే బాధ్యతను ఉపాధ్యాయులతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు కూడా తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రైమరీ స్కూల్ హెచ్ఎం కృష్ణమూర్తి,సెర్ప్ ఏపిఎం చీకటి రాజ్‌కుమార్,ఐనవోలు క్లస్టర్ కో ఆర్డినేటర్ టి.ప్రశాంత్,పంచాయితీ కార్యదర్శి నిర్మల్‌కుమార్,అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ గుండెపు సుభద్రా,స్వర్ణలత,మాజీ సర్పంచ్ కంజర్ల రమేష్,మండల పార్టీ అధ్యక్షులు సమ్మెట మహేందర్‌గౌడ్,మాజీ ఉప సర్పంచ్ బొల్లం ప్రకాష్,గ్రామ పార్టీ అధ్యక్షులు పైండ్ల సంపత్,మాజీ ఎంపీటీసీ బొల్లెపెల్లి మధుగౌడ్,సీనియర్ నాయకులు బుచ్చిరెడ్డి,నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# వర్షం కోసం రైతన్నల ఎదురు చూపులు..

**పరకాల-ప్రభాతవార్త:**



ఈ నెల 8న మృగశిర కార్తె ప్రారంభం అయి 8రోజులు అయిన పరకాల డివిజన్ పరిధిలో వర్షం కురియక వాన రాక రావాలా వద్దా అన్నట్టు దోబుచులాడుతుంది.ఇప్పటికే రైతాంగం తమ పొలాలను దున్ని విత్తనాలు వేసేందుకు సిద్ధం చేసుకోగా ఇప్పటి వరకు ఏ ఒక్క భారీ వర్షం కురియని కారణంగా రైతాంగం ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.జూన్ మొదటి వారంలో కురియాల్సిన వర్షాలు 2వ వారం దాటిన ఇప్పటికీ కురియక పోవడం పట్ల రైతుల్లో ఆందోళన కలిగిస్తుంది.వర్షాకాలం ఆరంభంలో ఉరుములు మెరు పులతో వర్షం దంచి కొట్టాల్సింది పోయి అందుకు విరుద్ధంగా మబ్బులు కమ్ముకోవటం అనంతరం ఎండ రావటం సాధారణంగా మారింది. తమ తమ పొలాలను దున్ని విత్తనాలు వేసేందుకు రైతన్నలు సిద్ధంగా ఉన్నప్పటికీ ప్రకృతి సహకరించపోవటంతో రైతన్న ముఖాలలో నిరాశ కనిపిస్తుంది.వాతావరణ శాఖ గత 3 రోజులుగా వర్షాలు కురుస్తాయని ప్రకటించినప్పటికీ ఇప్పటి వరకు ఏ ఒక్క వర్షం కురియలేదు.

# ఈజీఎస్ బిల్లుల చెల్లింపులో జరిగిన అక్రమాలపై డిఆర్‌డిఓ దర్యాప్తు...

**చిట్యాల, ప్రభాతవార్త**



మండలంలోని నవాబుపేట గ్రామంలో గతంలో జరిగిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పలు అవినీతి అక్రమాలు జరిగాయని గ్రామస్తులు ఇటీవల ఎంపీడీవో జయశ్రీ కి ఫిర్యాదు చేశారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ గ్రామంలో జరిగిన బిల్లుల చెల్లింపు అక్రమాలపై విచారణ జరిపించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం డిఆర్‌డిఓ నరేష్ గ్రామానికి చేరుకొని బిల్లుల చెల్లింపులో జరిగిన అవినీతి అక్రమాలపై గ్రామపంచాయితీ కార్యాలయంలో విచారణ చేపట్టారు. ఫిర్యాదుదారుల నుండి వాంగ్మూలాన్ని సేకరించారు. ఉపాధి హామీ పథకం పనులకు వెళ్లకుండా కొంతమంది భూస్వాములకు, ఐటీ ఉద్యోగులకు, పట్టణాల్లో ఉండే ఉద్యోగులకు ఉపాధి హామీ పథకంలో డబ్బులు చెల్లించారని కొంత మంది గ్రామస్తులు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే, గ్రామస్తుల ఫిర్యాదు బిల్లులు చెల్లింపులో జరిగిన అవినీతి అక్రమాలపై విచారణ జరి డిఆర్‌డిఓ తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో జయశ్రీ, ఏపీవో అలీమ్, గ్రామస్తులు ఉన్నారు.

# మృతుడి కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే పరామర్శ

**దుగ్గొండి, ప్రభాతవార్త**

మండలంలోని నాచినపల్లి గ్రామానికి చెందిన బండారి లక్ష్మణ్ గుండెపోటుతో శుక్రవారం మృతిచెందారు. ప్రార్థివ దేహానికి నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పూలమాల వేసి నివాళ్లర్పించారు. మృతుడి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. ఎలా మృతి చెందారో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ పరామర్శల్లో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# రక్తదానం ప్రాణదానంతో సమానం

## -విద్యార్థులు చదువులో ఉన్నతంగా రాణించాలి

## - జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా

*లింగాలఘణపురం, జూన్ 14 ప్రభాతవార్త :*

జిల్లాలోని లింగాలఘణపురం మండలంలోని కళ్లెం గ్రామంలో ప్రపంచ రక్తదాత దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా రిబ్బన్ కటింగ్‌చేసి ఆవిష్కరించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆపదలో ఉన్న మనిషిని ఆదుకునేందుకు ప్రతీ ఒక్కరూ రక్తదానం చేయాలని కోరారు. సురక్షితమైన, నాణ్యమైన రక్తాన్ని అవసరమైన వారికి అందించేందుకు మనం అందరం రక్తదానం చేసి ఒకరి ప్రాణాలను కాపాడుదామని పిలుపునిచ్చారు. బ్లడ్ బ్యాంకుల్లో తగిన నిల్వలు ఉండేలా చూసే బాద్యత అందరి మీద ఉందని పేర్కొన్నారు. అత్యవసర పరిస్థితుల్లో అవసరమైన వారికి రక్తదానం చేయడం అత్యంత కీలకమని వివరించారు. రక్తదానం ప్రాణదానంతో సమానమని తెలిపారు. అదేవిధంగా ఈ రక్తదాన కార్యక్రమానికి పెద్దఎత్తున రక్తదానానికి ముందుకు వచ్చిన దాతలను అభినందించారు. అలాగే వారిని శాలువాతో సత్కరించి ప్రశంసాపత్రాలను అందచేశారు. అనంతరం స్థానిక కళ్లెంలోని జడ్పీహెచ్‌ఎస్ పాఠశాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. ఈసందర్భంగా విద్యార్థులు ప్రతీరోజు బడికి హాజరు కావాలని, ఉపాధ్యాయులు చెప్పే బోధన పాఠాలను శ్రద్దగా విని నేర్చుకోవాలన్నారు. విద్యార్థులు చదువులో ఉన్నతంగా రాణించాలని సూచించారు.



పాఠ్యాంశాల్లోని పలు ప్రశ్నలను విద్యార్థులను అడుగగా వాటికి సరైన సమాధానాలు చెప్పిన విద్యార్థులను అభినందించారు. అనంతరం స్థానిక కళ్లెం లోని మిషన్ బగీరథ కింద ఇంటింటి నల్లా కనెక్షన్ల సర్వే ప్రక్రియను కలెక్టర్ పర్యవేక్షించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచినీటి సరఫరాకు సర్వేను పక్కాగా నిర్వహించాలని సూచించారు. ప్రభుత్వ మార్గ దర్శకాల ప్రకారం ఇంటింటి సర్వే చేపట్టినట్లు తెలిపారు. సమస్యలు లోపా లను క్షేత్రస్థాయిలో వివరాలను సేకరిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా సర్వే ప్రక్రియలో వివరాలు నమోదును పరిశీలించి సిబ్బందికి తగుసూచనలు చేశారు. అలాగే తానే స్వయంగా ఇంటి సభ్యులతో మాట్లాడి వివరాలను సేకరించి యాప్‌లో నమోదు చేశారు. కార్యక్రమంలో కలెక్టర్ వెంట డీఎం హెచ్ఓ హరీష్‌రాజ్, సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నిలువ నీడలేని అభాగ్యులకు అండగా నిలిచిన కార్పొరేటర్

## హర్షం వ్యక్తం చేసిన స్థానికులు

*పోచమ్మ మైదాన్, ప్రభాతవార్త*

అయిన వాళ్లు కాదనుకున్న అభాగ్యులను అక్కున చేర్చుకుని అండగా నిలిచి ఆదుకున్నారు 13వ డివిజన్ కార్పొరేటర్ సురేష్ కుమార్ జోషి

వివరాల్లోకి వెళితే.. వరంగల్ నగర పాలక సంస్థ పరిధిలోని 13వ డివిజన్‌లో నిలువ నీడ లేక దిక్కు తోచని స్థితిలో గతంలో ఎంతో గౌరవంగా బతికి చతికల పడి మతి స్థిమితం కోల్పోయి అయిన వారే తమకు ఎందుకులే అనుకుని రోడ్డుపై వదిలేసిన ఓ అక్క, తమ్ముడిని స్థానిక 13వ డివిజన్ కార్పొరేటర్ సురేష్ కుమార్ జోషి ఆదుకుని వారు ఉండడానికి నిలువ నీడ కల్పించారు. అంతేకాకుండా వారికి అన్ని విధాలా సమఆయం చేస్తామని తెలిపారు. గతంలో పోచమ్మ మైదాన్‌లో నివసించిన రంజిత్ కుమార్ డిస్ట్రిక్ క్రికెట్ క్రీడాకారుడు (38), అలాగే సోదరి సికెఎం కళాశాలలో చదువుకోగా సిహెచ్.రమాదేవి (41), ఆమె వృత్తి టీచర్ కాగా దురదృష్టవశాత్తు ప్రస్తుతం మతిస్థిమితం కోల్పోయింది. వీళ్ల ఇద్దరి ఆర్థిక పరిస్థితి బాగోలేక తమ్ముడు,



అక్క సికెఎం కళాశాల మైదానం వెనుక గవర్నమెంట్ హాస్టల్ ముందు ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ తట్టుకోలేక కవర్లు కప్పుకుని తల దాచుకుంటున్నారు. వారి పరిస్థితిని గమనించిన దేశాయిపేట వాసులు స్థానిక డివిజన్ కార్పొరేటర్ సురేష్ కుమార్ జోషి దృష్టికి తీసుకెళ్లగా ఆ ఇద్దరి దయనీయ పరిస్థితిని చూసి చలించిపోయారు. కార్పొరేటర్ వారు నివ సించడానికి తన సొంత ఖర్చులతో గుడిసె వేయించి వారికి అండగా నిలిచారు. సొంత వాళ్లే కాదనుకుని గాలికి వదిలేసిన వారికి అండగా నిలిచారు. అంతేకాక అంగన్‌వాడీ అధికారులతో మాట్లాడి ఇరువురికి ఒకపూట భోజన వసతి కూడా ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా మానవత్వం చాటుకున్న కార్పొరేటర్ సురేష్ కుమార్ జోషిని బాధితులతో పాటు స్థానికులు అభినందించారు.

# లోడ్ లారీ బోల్తా: ఇద్దరు దుర్మరణం

మొదటి పేజి తరువాయి :

*గూడూరు, జూన్ 14, ప్రభాతవార్త*

జమాయిల్ కర్ర లోడ్‌తో వెళుతున్న ఓ లారీ అదుపుతప్పి బోల్తా కొట్టిన సంఘటనలో ఇద్దరు యుకులు అక్కడికక్కడే మృతి చెందారు. ఈ సంఘటన మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రంలో శుక్రవారం ఉదయం జరిగింది. వివరాలిలా ఉన్నాయి. బలార్షాకు జమాయిల్ కర్రల లోడ్‌తో



వెళుతున్న ఓ లారీ గూడూరు బస్టాండ్ సెంటర్‌లోని మూలమలుపు వద్ద అదుపుతప్పి బోల్తా కొట్టింది. ఈ సంఘటనలో జమాయిల్ కర్రల కింద పడి గూడూరు సిఐ గన్‌మన్‌గా పని చేస్తున్న మండలంలోని కొంగరగిద్ద గ్రామానికి చెందిన ధనసరి పాపారావు(35), మండలంలోని పాతమచ్చర్ల గ్రామానికి చెందిన సిఆర్‌టి ఉపాధ్యాయుడు చుంచ దేవేందర్(35)లు అక్కడికక్కడే మృతి చెందారు. లారీ బోల్తా కొట్టిన సమయంలో వీరిద్దరు బస్టాండ్ సెంటర్‌లోని ఓ టీస్టాల్ వద్ద నిలబడి మాట్లాడుకుంటున్నారు. ఈ హఠాత్‌పరిణామంతో జమాయిల్ కర్రల కింద పడి సజీవ సమాధయ్యారు. లారీ డ్రైవర్, క్లీనర్లు సమీపంలోని పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి లొంగిపోయారు. ఈ సంఘటనలో ఓ ట్రాలీ ఆటో, ఓ ప్యాసింజర్ ఆటో ధ్వంసమయ్యాయి.





సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు, స్థానిక యువకులు లారీ నుండి కుప్పగా పడిపోయిన జమాయిల్ కర్రలను రెండు గంటల పాటు శ్రమించి తొలిగించి ఇద్దరి మృతదేహాలని బయటకు తీసారు. రెండు జెసిబిల సాయంతో బోల్తా పడిన లారీని లేపారు. ప్రమాద సంఘటన సమాచారం అందుకున్న జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్‌కేకన్ హుటాహుటిన గూడూరుకు చేరుకొని సహాయక చర్యలను పర్యవేక్షించారు. మృతదేహాలకు పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం కానిస్టేబుల్ పాపారావు అంత్యక్రియలను అతని స్వగ్రామంలో పోలీసు లాంఛనాల నడుమ నిర్వహించారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ నగేష్ తెలిపారు.






# వేం పురుషోత్తంరెడ్డికి మంత్రులు, ఎమ్మెల్యేల నివాళ్లు

*ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:*



హనుమకొండ సిఎస్ఆర్ గార్డెన్‌లో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి అన్న పురుషోత్తం రెడ్డి సంవత్సరీకంలో మంత్రివర్యులు కొండా సురేఖ, ధనసరి అనసూయ(సీతక్క) పొన్నం ప్రభాకర్, తెలంగాణ శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, ప్రభుత్వ విప్‌లు జాటోతు రామచంద్రనాయక్, ఆది శ్రీనివాస్, సహచర శాసనసభ్యులు భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ, మానుకొండూరు శాసన సభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ, పెద్దపల్లి శాసన సభ్యులు చింతకుంట విజయ రమణారావు, పాలకుర్తి శాసన సభ్యులు హనుమాండ్ల యశస్వినిరెడ్డి, వర్దన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, పురుషోత్తమరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పోరిక బలరామ్‌నాయక్, చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, స్టేట్ ఫైనాన్స్ కార్పొరేటర్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, డిసిబి బ్యాంక్ చైర్మన్ మారినేని రవీందర్‌రావు, వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, పలు కార్పొరేషన్ల చైర్మన్లు, జిల్లా అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకులు వివిధ అనుబంధ సంఘాల నాయకులు, మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్యాబోదన

*ఐనవోలు, ప్రభాతవార్త*



ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య బోదన ఉంటుందని పున్నేలు గ్రామ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాయరాకుల పరమేశ్వర్ అన్నారు. శుక్రవారం మండలం లోని పున్నేలు గ్రామంలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు రాయరాకుల పర మేశ్వర్ ఆధ్వర్యంలో ఒకటవ తరగతిలో చేరిన విద్యార్దులకు పలకలపై అక్షరాలు పెట్టించి అక్షరాభ్యాస కార్యక్రమంతో పాటు విద్యార్దులకు దుస్తు వులు, పుస్తకాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కాంప్లెక్స్ హెడ్ మిసెస్ మాధవి, ఏఏపిసి అధ్యక్షురాలు పొన్నం రామ, గుడి కందుల రేణుకలు ప్రారంభించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వసంత, యాకయ్య, కొమురమ్మ, ఇందిరా, స్వప్న, నరేందర్, అంగన్వాడీ టీచర్లు తదితరులు ఉన్నారు.

# సమీకృత వ్యవసాయం చేయాలి

**నడిగూడెం, జూన్14, ప్రభాతవార్త :**

సమీకృత వ్యవసాయం చేపడితే నిత్యం ఆదాయం పొంద వచ్చునని, జిల్లా ఉద్యానవన శాఖాది కారి తీగల నాగయ్య అన్నారు. శుక్రవారం మండలం లోని సిరిపురం గ్రామంలో ఆదర్శ రైతు వాకికర్ల శేషు కుమార్ సమీకృత వ్యవసాయ క్షేత్రాన్ని పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడారు. సమీకృత వ్యవసాయంతో కలిగే ప్రయోజనాలను వివరించారు. రైతులు ఈ వ్యవసాయంపై అవగాహన పెంపొందించుకోవాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో రైతులకు శిక్షణ శిభిరాల ద్వారా సమీకృత వ్యవసాయంపై సూచనలు, సలహాలు ఇస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఉద్యానవన శాఖాధికారి జగన్, పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లకు ఇంటినెంబర్లు ఇవ్వాలని కమిషనర్‌కు సీపీఎం వినతి

జనగామ టౌన్, జూన్ 14 ప్రభాతవార్త : జనగామ పట్టణంలోని మూడవ విడత ఇందిరమ్మ లబ్ధిదారులకు పట్టాలు ఇవ్వగా వాటిల్లో రేకుల ఇండ్లు నిర్మించుకున్న వారికి ఇంటినెంబర్లు ఇవ్వాలని కోరుతూ శుక్రవారం సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో జనగామ మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లుకు మెమోరాండం అందచేశారు. ఈసందర్భంగా సీపీఎం పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ మాట్లాడుతూ ఎక్కాడితేగాని డొక్కాడని స్థితిలో ఉండి కాయకష్టం చేసి ఇండ్లు కట్టుకున్నారని, అందులో ఉందామంటే కరెంటులేదని, ఇంటి కిరాయిలు వేయి రూపాయిల నోటువంటిదని, ఈరోజు



మూడువేలు ఉంటే ఐదువేలకు పెరిగిందని, ఎన్నికల్లో ఇచ్చిన ఐదులక్షల లోను ఇచ్చి వాగ్దానాలను నిలబెట్టుకోవాలన్నారు. అలాగే వాటికి మోటేషన్ చేసి ఇండ్లు నెంబర్లు ఇవ్వాలని, అందులో మౌలికసదు పాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజలందరిని ఐక్యంచేసి పెద్దఎత్తున మున్సిపల్ కార్యాలయం ముట్టడిస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు బూడిదగోపి, సుంచు విజేందర్, ఇందిరమ్మ లబ్ధిదారుల అధ్యక్షురాలు కళ్యాణం లింగం, పట్టణ కమిటీ సభ్యులు పల్లెర్ల లిత, రజిత, జయ, రమాదేవి, కమల, సౌందర్య, శాంత రమ, సుధాకర్, అండాలు, బాలస్వామి, పద్మ పాల్గొన్నారు.

## రక్తదాత మల్లిగారి రాజును అభినందించిన కలెక్టర్

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



జనగామ జిల్లా లింగాలఘణపురం మండలం కళ్లెం గ్రామంలో అంతర్జాతీయ రక్తదాతల దినోత్సవం సందర్భంగా శుక్రవారం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా 89సార్లు రక్తదానం చేసిన మల్లిగారి రాజును జనగామ జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా శాలువాతో సత్కరించి అభినందించారు. అనంతరం కలెక్టర్ రిజ్వాన్‌భాషా మాట్లాడుతూ ఆరోగ్యంగా ఉన్న ప్రతీ ఒక్కరూ రక్తదానం చేయాలని ఈసందర్భంగా పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అధికారులు, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధికి సహకరించాలని ఎమ్మెల్యే కడియంకు వినతి

రఘునాథపల్లి, జూన్ 14 ప్రభాతవార్త :



మండలంలోని కోడూరు గ్రామస్తులు స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిని శుక్రవారం ఆయన నివాసంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ జడ్పీటీసీ రాంబాబు ఆధ్వర్యంలో కోడూరు గ్రామస్తులు పలు అంశాలపై ఎమ్మెల్యేకు వినతిపత్రం అందచేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాభివృద్ధి, పెద్దవాగులో పైపులు వేయడం శాశ్వత పరిష్కారం గురించి, కోడూరు నుంచి చీటూరు వరకు బీటీ రోడ్డు మంజూరు చేయాలని కోరగా ఎమ్మెల్యేసానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈకార్యక్రమంలో కోడూరు గ్రామపార్టీ అధ్యక్షుడు పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా సామూహిక అక్షరాభ్యాసం

రఘునాథపల్లి, జూన్ 14 ప్రభాతవార్త :



మండలకేంద్రంలోని స్థానిక ప్రైమరీ పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని పురస్కరించుకుని స్థానిక లయన్స్‌క్లబ్ ఆఫ్ రఘునాథపల్లి స్టేషన్ వారి సౌజన్యంతో పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న నర్సరీ ఎల్‌కెజీ, యూకేజీ విద్యార్థిని విద్యార్థులకు పలకలు, బలపాలు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షులు శంకర్‌రెడ్డి, కోశాధికారి ప్రదీప్‌కుమార్, లయన్ సభ్యులు కందుల అనిల్‌కుమార్, కదారి శ్రీనివాస్, ఎండి.రహీం, కోళ్లరాజు, ఇమ్మడిశెట్టి కరుణాకర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## బియ్యం అక్రమ రవాణా చేస్తే చర్యలు తప్పవు

### -జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి రోజారాణి

తరిగొప్పుల, జూన్ 14 ప్రభాతవార్త :



పీడీఎఫ్ బియ్యంను అక్రమ రవాణా చేస్తే చర్యలు తప్పవని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి రోజారాణి అన్నారు. శుక్రవారం తరిగొప్పుల మండలకేంద్రంలోని బియ్యం నిల్వ ఉంచే కాలనీలు, ఇండ్లలోసోదాలు నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ బియ్యాన్ని ఎవరైనా సేకరిస్తే సమాచారం అందించాలన్నారు. గ్రామాల్లో ఎక్కడైనా పీడీఎఫ్ బియ్యాన్ని విక్రయించినా లేక కొన్నా అట్టి వారిపై పీడీయాక్టు కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. అనంతరం మండలకేంద్రంలోని 7వ, 10వ రేషన్‌దుకాణాలతో పాటు మండలంలోని బొంతగట్టు నాగారం గ్రామంలోని 4వ రేషన్ దుకాణాన్ని సందర్శించి బియ్యం నిల్వలను పరిశీలించారు.

## డీసీసీ బ్యాంకు సేవలు సద్వినియోగం చేసుకోవాలి

తరిగొప్పుల, జూన్ 14 ప్రభాతవార్త :



తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా డీసీసీ బ్యాంక్ దశాబ్ది డిపాజిట్ పథకాన్ని ప్రవేశపెట్టిందని ఇట్టి సదవకాశాన్ని ఖాతాదారులు వినియోగించుకోవాలని డీసీసీబీ డైరెక్టర్ కేశిరెడ్డి ఉపేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక డీసీసీ బ్యాంక్ ఆవరణలో కరపత్రాన్ని ఆవిష్కరించిన అనంతరం ఆయన ఖాతాదారులకు పథకంపై అవగాహన కల్పించారు. ఈ పథకంలో అత్యధికంగా రూ.5లక్షల వరకు డిపాజిట్ చేసుకునే సౌకర్యం ఉందన్నారు. నెలవారి త్రైమాసిక వడ్డీ సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. 365రోజులకు డిపాజిట్‌పై 8.10వడ్డీ ఇవ్వడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ చుక్క గణేష్, సీఈవో వెంకటయ్య, బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

పాలకుర్తి, జూన్ 14 ప్రభాతవార్త : పాలకుర్తి మండలకేంద్రంలోని రాజీవ్‌చౌరస్తాలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి ఆర్ఎంపీ, పీఎంపీ అసోసియేషన్ మండల కమిటీ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈసందర్భంగా గౌరవ అధ్యక్షులు పోగు శ్రీనివాస్, అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చిట్యాల వేణు, బిర్రు సోమేశ్వర్ మాట్లాడుతూ ఆర్ఎంపీ, పీఎంపీల సమస్యలపై కలవగానే వెంటనే పరిష్కారానికి హామీ ఇచ్చిన రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపి ఆర్ఎంపీ, పీఎంపీలపై దాడులు ఆపుతామని తెలుపడం హర్షణీయం అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్ఎంపీ, పీఎంపీలు సత్యనారాయణ భార్గవ్, రాంబాబు, సోమన్న, రామ్మూర్తి, శ్రీనివాస్, వెంకన్న, పాషా, మధు, శ్రీనివాస్, నరేష్, సోమనారాయణ, శ్రీకాంత్, ఓంకార్ పాల్గొన్నారు.

# జనగామ వార్త



జనగామ టౌన్, పాలకుర్తి, దేవరుప్పుల, తరిగొప్పుల, లింగాలఘణపురం

## బాధిత కుటుంబానికి పరామర్శ

తరిగొప్పుల, జూన్ 14 ప్రభాతవార్త :



మాల మహానాడు జాతీయ ప్రధాన కార్యదర్శి, టీజేఎస్ ప్రధాన కార్యదర్శి అయిన అక్కరాజుపల్లి గ్రామానికిచెందిన బైరి రమేష్ తండ్రి ఇటీవల పరమపదించారు. ఈవిషయం తెలుసుకున్న అద్దంకి దయాకర్, సీఎం పీఆర్వో అయోధ్యరెడ్డి బాధిత కుటుంబాన్ని శుక్రవారం పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలియచేశారు. రెయిన్‌బో యూత్ అధ్యక్షుడు అంకంరాజు, అనుప్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## భార్యపై హత్యాయత్నం చేసిన భర్తకు పదేళ్ల జైలుశిక్ష

### - రూ.5వేల జరిమానా

జనగామ టౌన్, జూన్ 14 ప్రభాతవార్త : భార్యపై హత్యాయత్నం చేసిన భర్తకు జనగామ కోర్టు అసిస్టెంట్ సెషన్స్ జడ్జి సి.విక్రమ్ గురువారం పదేళ్ల జైలుశిక్షతోపాటు రూ.5వేల జరిమానా విధించారు. పోలీసుల కథనం ప్రకారం... రఘునాథపల్లి మండలం జాఫర్‌గూడెంకు చెందిన బత్తుల నర్సయ్యకు నర్మెట మండలం గండిరామారానికి చెందిన రజితతో వివాహం జరిగింది. కాగా, భార్యపై అనుమానం పెంచుకున్న భర్త నర్సయ్య 2022లో రజితపై గొడ్డలితో హత్యాయతననం చేయడంతో పోలీసులు కేసునమోదు చేసి కోర్టులో హాజరుపరిచారు. వాదోపవాదనలు ముగిసిన అనంతరం గురువారం నిందితుడికి కోర్టు పదిసంవత్సరాల జైలు శిక్షతోపాటు రూ.5వేల జరిమానా విధించింది. బాధితురాలు తరుపున వాదనలు వినిపించిన న్యాయవాది పీపీ స్టీఫెన్, సహాయకురాలు శ్రీదేవి, న్యాయవాదులు హర్షం వ్యక్తంచేశారు.

## సాదాసీదాగా మండల సర్వసభ్య సమావేశం

తరిగొప్పుల, జూన్ 14 ప్రభాతవార్త : తరిగొప్పుల మండలకేంద్రంలోని స్థానిక రైతు వేదిక భవనంలో ఎంపీపీ జొన్నగోని హరిత సుదర్శన్‌గౌడ్ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం శుక్రవారం ఏర్పాటుచేశారు. ఈసమావేశానికి కొన్నిశాఖల అధికారులు గైర్హాజరు అయ్యారు. హాజరైన అధికారులు తమ ప్రగతి నివేదికను సభకు విన్నవించాఉ. ఈసందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రస్తుత వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందే ప్రమాదం ఉన్నందున వైద్యశాఖ ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించాలన్నారు. ఎంపీటీసీ అర్జుల మధుసూదన్‌రెడ్డి ప్రస్తుత వర్షాకాల సీజన్‌లో రైతులకు ఎరువుల కొరత ఉండకుండా చూడాలని డీసీసీబీ డైరెక్టర్ కేశిరెడ్డి ఉపేందర్‌రెడ్డిని కోరారు. అనంతరం గ్రామాలకు సేవలు అందించిన తాజా మాజీ సర్పంచ్‌లను ఎంపీపీ శాలువాలతో సత్కరించి జ్ఞాపికలను అందచేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఆలేటి దేవేందర్‌రెడ్డి, ఎంపీఓ ఆగ మిస్బా ఆలం, జడ్పీటీసీ ముద్దసాని పద్మజా వెంకట్‌రెడ్డి, వైస్ ఎంపీపీ చెన్నూరి ప్రమీల సంజీవ, ఎంపీటీసీలు భూక్య జూంలాల్, తుపాకుల మంగా, మాజీ సర్పంచ్‌లు దామెర ప్రభుదాస్, బుచ్చిరాజు యాదవ్, బెల్లంరాజు, భూక్యరవి, వీరమ్మ, బాలమణి, పంచాయతీకార్యదర్శులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## రక్తదాన దినోత్సవం సందర్భంగా రక్తదాతలకు సన్మానం

నర్సంపేట, జూన్ 14, ప్రభాతవార్త



ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా శానబోయిన రాజ్‌కుమార్‌ని ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటి వారి ఆధ్వర్యంలో రక్తదాతలకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. నర్సంపేట నియోజకవర్గం దుగ్గొండి మండలానికి చెందిన బ్లడ్ డొనేషన్ మోటివేటర్ శానబోయిన రాజ్‌కుమార్‌ని సన్మానించి కలెక్టర్ సిక్తాపట్నాయక్, రెడ్‌క్రాస్ కమిటీ సభ్యులు శానబోయిన రాజ్‌కుమార్ మాట్లాడుతూ ప్రపంచ రక్తదాతల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. గత పది సంవత్సరాలుగా దుగ్గొండి మండల యువతతో పాటు నర్సంపేట నియోజకవర్గంలోని వివిధ మండలాల శ్రేయోభిలాషులు, యువకుల సహకారంతో దరిదాపుల 2000 యూనిట్ల రక్తాన్ని ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటికి (ఐఆర్‌సీఎస్), ఎంజిఎం(ఎంజీఎం) వారికి అందించడానికి ముందు ఉండి నడిపించిన నా సహచర మిత్రులకు, నాయకులకు ప్రత్యేకించి రక్తదాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు. రక్తదాన శిబిరాలను నిర్వహించడమే కాకుండా అత్యవసర పరిస్థితుల్లో ఉన్నటువంటి పేషెంట్స్‌కి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి, ఎంజిఎం ద్వారా వారికి రక్తాన్ని తిరిగి ఇచ్చే విధంగా కృషి చేయడం జరిగింది. యూత్ ఫర్ స్వచ్ఛ దుగ్గొండి బాధ్యులకు ఎన్నారై మిత్రులకు, స్వచ్ఛంద సంస్థల బాధ్యులకు, టీఎడీయూ ఆటో డ్రైవర్ సోదరులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## నేషన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఓపెన్ స్కూల్ పరీక్షను వ్రాతపూర్వకంగా నిర్వహించాలి

నర్సంపేట, జూన్ 14, ప్రభాతవార్త



ఆశా వర్కర్లకు నిర్వహించే ఎన్ఐఓఎస్ పరీక్ష నుండి మినహాయింపు ఇవ్వాలని లేదా రాతపూర్వకంగా నిర్వహించాలని కోరుతూ ఆశా వర్కర్ల యూనియన్(బీఆర్‌టియూ అనుబంధం) బీఆర్‌టియు వరంగల్ జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు, ఆశా వర్కర్ల యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బందారి మంజుల ఆధ్వర్యంలో వరంగల్ డీఎంఅండ్‌హెచ్‌వో వెంకటరమణకి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 18 సంవత్సరాల క్రితం ఆశా వర్కర్ పనిచేయడానికి ఎవరు ముందుకు రాని సమయంలో ఏడవ తరగతి చదువుతో చాలు అని 40 రోజుల ట్రేనింగ్ ఇచ్చి ఆశాలను నియామకం చేశారని, నాటి నుండి నేటి వరకు అన్ని నరకాల విధులను నిర్వహిస్తూ వస్తున్నారని ఇప్పుడు కొత్తగా కంప్యూటర్ ఆన్లైన్లో పరీక్ష నిర్వహిస్తే ఎలా వారికి అవగాహన ఉంటుందని అన్నారు. ఆన్లైన్లో కాకుండా పరీక్షను వ్రాతపూర్వకంగా నిర్వహించాలని కోరారు. గత ప్రభుత్వంలో ఆశలకు ఒకటవ తేదిన ఆశ వర్కర్లకు తమ ఖాతాల్లో పారితోషకాలు పడేవని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రతి నెల పెండింగ్లో ఉన్నాయని అన్నారు. ప్రతి ఆశకు 18వేల రూపాయల పారితోషికం ఇస్తానని హామి ఇచ్చిందని వెంటనే అమలు చేయలని డిమాండ్ చేశారు. పై సమస్యల పరిష్కారం కోసం నేడు హైదరాబాద్‌లో వైద్య ఆరోగ్యశాఖ కమీషనర్ కార్యాలయంలో ముందు జరిగే ధర్నా కార్యక్రమంలో ఆశా వర్కర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కల్వల లలిత, తడుగుల సంధ్య, మామిడాల రమ, విజయ, అనిత తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో మాజీ సర్పంచ్ మృతి

దుగ్గొండి, జూన్ 14, ప్రభాతవార్త



మండలంలోని పోనకల్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఇటుకాల సాంబయ్య గుండెపోటుతో శుక్రవారం మృతిచెందారన్నారు. శుక్రవారం ఉదయం తన వ్యవసాయ భూమి వద్దకు వెళ్లి తిరిగి ఇంటికి వచ్చారన్నారు. చాతిలో నొప్పి రావడంతో ఆసుపత్రికి తరలిస్తున్న క్రమంలో మార్గమధ్యలో మృతిచెందాడన్నారు. మృతునికి భార్య కుమారులు ఉన్నారన్నారు.

## ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలి

### -ఏఐఎఫ్‌డీఎస్ వరంగల్ జిల్లా కార్యదర్శి జన్ను రమేష్

నల్లబెల్లి, జూన్ 14, ప్రభాతవార్త




ప్రైవేటు విద్యా సంస్థలు అధిక ఫీజులతో తల్లిదండ్రులను ఆర్థిక ఇబ్బందులకు గురి చేస్తున్నాయని, ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమైక్య(ఏఐఎఫ్‌డీఎస్) జిల్లా కార్యదర్శి జన్ను రమేష్, నర్సంపేట డివిజన్ కార్యదర్శి మార్త నాగరాజులు ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం ఆ సంఘ నాయకుల ఆధ్వర్యంలో పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఎంఈవోకు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫీజుల నియంత్రణ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని, గుర్తింపులేని ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని అన్నారు. అదేవిధంగా ప్రభుత్వం నిబంధనల ప్రకారం స్కూల్ యూనిఫామ్స్, పుస్తకాలు, పాఠశాలలో అమ్మకుండా కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులు దీనిపై నిఘా పెట్టాలన్నారు. ప్రభుత్వ విద్యా సంస్థల్లో మౌళిక వసతులు నెలకొల్పాలన్నారు. సామాన్యుడికి విద్య అందని ద్రాక్షలా మారిందని, ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌళిక వసతులు నెలకొల్పినప్పుడే అందరికి విద్య అందుతుందన్నారు. ప్రైవేటు స్కూలు బస్సులపై నిఘా ఉంచాలని పర్మిట్ లేని కాలం చెల్లిన వాహనాలను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. డ్రైవర్లకు ఫిట్నెస్ సరిగా ఉండేలా చూడాలన్నారు. అలాగే విద్యా హక్కు చట్టం పకడ్బందీగా అమలు చేయాలని అన్నారు. లేనియెడల విద్యార్థి ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు అంజిత్, వంశీ రాకేషన్, తదితరులు పాల్గొన్నారు.

## తల్లికి తలకొరివి పెట్టిన మతిస్థిమితం లేని కొడుకు

చెన్నారావుపేట, జూన్ 14, ప్రభాతవార్త



మండలంలోని జల్లి గ్రామంలోని కాట ఉప్పలయ్య భార్య ఎల్లమ్మ అనారోగ్యంతో చనిపోగా వారికి నలుగురు కూతుళ్ళ ఒక కొడుకు ఉన్నారు. అతి పేద కుటుంబం కావున వారి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి 25000 రూపాయలు మాజీ ఎంపిపి జక్క అశోక్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్‌హెచ్ఆర్‌సీ జిల్లా ప్రధాన కార్యదర్శి సంగెం రమేష్, మేరుగు బాబు, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు యాట సుధాకర్, పెద్ద మనిషి కాట కుమారస్వామి, పిఎసిఎస్ డైరెక్టర్ డీ.కొమ్మాలు, సముద్రాల బిక్షపతి, మాజీ వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

## క్రిమిసంహారక మందు తాగి వృద్ధురాలు మృతి

దుగ్గొండి, జూన్ 14, ప్రభాతవార్త

మండలంలోని కేశవపురం గ్రామానికి చెందిన చల్ల జయమ్మ(68) అనే వృద్ధురాలు క్రిమిసంహారక మందు తాగి మీతిచెందిన సంఘటన శుక్రవారం జరిగింది. కుమారుడు చల్ల మోహన్ పోలీసుల ఫిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. ఇదే గ్రామానికి చెందిన చల్ల జయమ్మ గత 20 సంవత్సరాల నుండి ఆరోగ్యం బాగలేదన్నారు. మానసికంగా బాదపడుతూ ఇంట్లో ఎవరు లేని సమయంలో క్రిమిసంహారక మందు తాగిందన్నారు. కుటుంబ సభ్యులు, వ్యవసాయ బావి వద్దకు పోయి పనులు ముగించుకొని ఇంటికి వచ్చే సరికి జయమ్మ నోట్లో నుండి మందు కక్కుతుందన్నారు. వెంటనే వరంగల్ ఎంజిఎంకు తరలించారు. చికిత్స పొందుతూ శుక్రవారం మృతిచెందిందన్నారు. మృతురాలుకు ఇద్దరు కుమారులు ఉన్నారన్నారు. స్థానిక పోలీసులు సంఘటన స్థలానికి వచ్చి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.



నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం

## రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి

### -తక్కల్లపల్లి రవీందర్‌రావు

నర్సంపేట, జూన్ 14, ప్రభాతవార్త



రక్తదాతల దినోత్సవం సందర్భంగా వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి తక్కలపల్లి రవీందర్‌రావు రక్తదాన చేశారు. మున్సిపాలిటీ ఫ్లోర్‌లీడర్ వేముల సాంబయ్యగౌడ్ మాట్లాడుతూ ప్రస్తుత జీవన విధాన పరిస్థితుల్లో తలసేమియా వంటి వ్యాధులతో పాటు అనేక ప్రమాదాలతో ప్రాణాలు కోల్పోతున్న వారి కోసం 18 ఏళ్ల నుంచి 60 ఏళ్ల లోపు ఉన్న ప్రతి పౌరుడు రక్తదానం చేసి మరొకరి ప్రాణానికి దాత కావాలని తద్వారా ఒకరిని ఒకరు కాపాడుకున్న వాళ్లం అవుతామని అన్నారు. ఈ సందర్భంగా 25 సార్లు రక్తదానం చేసిన ఎర్రబోయిన రాజశేఖర్‌ను కాంగ్రెస్ పార్టీ నాయకులు శాలువాతో సన్మానించారు. వారిని ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరు రక్తదానం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి డీఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ ఐ.ప్రకాష్, వరంగల్ జిల్లా వైద్య విధాన పరిషత్ అధికారి డాక్టర్ పి. గోపాల్, జిల్లా మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ తదితరులు పాల్గొన్నారు.

## చేగువేరాను యువత స్ఫూర్తిగా తీసుకోవాలి

నర్సంపేట, జూన్ 14, ప్రభాతవార్త



ప్రపంచ విప్లవకారుడు చేగువేరాను యువత స్ఫూర్తిగా తీసుకోవాలని ఎంసిపిఐ(యు) జిల్లా కమిటీ సభ్యులు, కొత్తకొండ రాజమౌళి ఏఐఎఫ్‌డీఎస్ జిల్లా కార్యదర్శి జన్ను రమేష్, ఏఐఎఫ్‌డిఎస్ డివిజన్ కార్యదర్శి మార్త నాగరాజు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా 14-06-2024 రోజున నర్సంపేట పట్టణంలో చేగువేరా 96వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ప్రపంచ దేశాలలో శాంతి, సౌభ్రాతృత్వం కోసం చేగువేరా తన జీవితాన్ని త్యాగం చేశారని ఆయన త్యాగాలను కొనియాడారు. చేగువేరాను ఈ దేశ యువత స్ఫూర్తిగా తీసుకోవాలని ఈ దేశంలో సమసమాజ స్థాపన కోసం ఆయన అడుగుజాడల్లో పయనించాలన్నారు. రచయితల ఒక డాక్టర్‌గా రాజకీయవేత్తగా ప్రపంచ దేశ ప్రజలకు సేవలు చేశారన్నారు. ఆయన అడుగుజాడల్లో పయనించినప్పుడే చేగువేరాకు నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎఫ్‌డిఎస్ జిల్లా కమిటీ సభ్యులు రాకేష్, అజయ్, అజిత్, తదితరులు పాల్గొన్నారు.

## క్షయ వ్యాదిని నిర్మూలించాలి

దుగ్గొండి, జూన్ 14, ప్రభాతవార్త



క్షయ వ్యాదిని నిర్మూలించేందుకు పాటుపడాలని ప్రాథమిక వైద్యాధికారి కిరణ్‌రాజ్ అన్నారు. మండల కేంద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం ఆశాలకు ఏఎన్ఎంలకు క్షయవ్యాది బీసీజీ వ్యాక్సిన్‌పై అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీబి రోగస్తులను గుర్తించి బీసీజీ వ్యాక్సిన్‌ను వేయించాలన్నారు. 60 సంవత్సరాలు పైబడిన పొగ త్రాగిన షుగర్ వ్యాది ఉన్న క్షయ వ్యాది రాకుండా బీసీజీ వ్యాక్సిన్‌ను వేయించాలన్నారు. 2027 వరకు భారతదేశంలో క్షయవ్యాది రాకుండా నిర్మూలించాలన్నారు. క్షయవ్యాదిపై సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు, వనమాల, దుర్గారాణి, సీహెచ్‌వో సలోమి, హెచ్ఈవో సాంబయ్య, పిహెచ్ఎన్ మనోజ, ఫార్మసిస్టు రమణ, హెల్త్ అసిస్టెంట్ రహెమాన్, సాయికుమార్, చాణిక్య, స్టాఫ్‌నర్సు మంజు, ఏఎన్ఎంలు రోజమ్మ, సరస్వతి, బుజ్జమ్మ, కోమల, ఆశా కార్యకర్తలు సునిత, సరళ, అనిత తదితరులు పాల్గొన్నారు.

# ప్రాజెక్టులకు భూసేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలి

## అధికారుల సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ ఆదేశాలు

*ఖమ్మం, జూన్ 14, ప్రభాతవార్త:*
జిల్లాలో చేపడుతున్న వివిధ ప్రాజెక్టులకు సంబంధించి భూసేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లాలో చేపట్టిన రైల్వే, జాతీయ రహదారులు, నీటి పారుదల ప్రాజెక్టుల భూసేకరణ పురోగతిపై అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాజెక్టులకు సంబంధించి వాస్తవ అవసరం మేరకు భూసేకరణ చేపట్టాలన్నారు. మూడో రైల్వేలైన్‌కు సంబంధించి జిల్లాలో 59.17హెక్టార్ల భూసేకరణ జరపాల్సి ఉండగా 54.28 హెక్టార్లకు అవార్డ్ పాస్ చేసి, భూమిని స్వాదీనం చేసుకొని, రైల్వేలకు అప్పగించినట్లు తెలిపారు. మిగులు 4.11 హెక్టార్లకు గాను చర్యలు వేగవంతం చేసి మూడో లైన్ పనులు వేగవంతం అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. డోర్నకల్ జంక్షన్, భద్రాచలం రోడ్ జంక్షన్‌ల మధ్య రైల్వే డంబ్లింగ్ లైన్ ప్రాజెక్టుకు సంబంధించి సింగరేణి మండలం కమలాపురం, పోచారం, సింగరేణి కారేపల్లి, కోమట్లగూడెం, రేలకాయలపల్లి గ్రామాల్లో 57.045ఎకరాల భూసేకరణకు గాను జెఎంఎస్ సర్వే ప్రక్రియ చేపట్టి పిఎన్ పబ్లిస్ చేయాలన్నారు. రఘునాథపాలెం మండలం పాపటపల్లి చింతకాని



మండలం బస్వాపురం, నాగులవంచ, పాతర్లపాడు, ఎర్రుపాలెం మండలం, ఎర్రుపాలెం వద్ద రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణాలకు భూసేకరణ ప్రక్రియ పూర్తి చేసి, రైల్వేలకు అప్పగించాలన్నారు. ఖమ్మం దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే ప్యాకేజి-1 కొరకు జిల్లాలో 548.08 ఎకరాల భూసేకరణకు గాను, 507.2925 ఎకరాలకు ఆవార్డ్ పాస్‌కాగా, రూ.144.84కోట్లు భూమి కోల్పోయిన రైతుల ఖాతాలకు జమచేసినట్లు ఆయన అన్నారు. ఇంకనూ 40.1875ఎకరాలకు సంబంధించి భూసేకరణ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఇదే ప్రాజెక్ట్ ప్యాకేజి-2 క్రింద 424.19 ఎకరాల భూ సేకరణ అవసరం కాగా 407.0450ఎకరాలకు ఆవార్డ్ పాస్ చేసి, ఇప్పటివరకు రూ.98.34కోట్లు పరిహారం చెల్లించినట్లు ఇంకనూ 17.1450 ఎకరాల భూసేకరణ ప్రక్రియ పూర్తి చేయాల్సి ఉందన్నారు. ఖమ్మం దేవరపల్లి గ్రీన్‌ఫిల్డ్ నేషనల్ హైవే ప్యాకేజి 3 క్రింద 383.3325 ఎకరాల భూసేకరణకు గాను 371.1200ఎకరాలకు ఆవార్డ్ పాస్ చేసి, రైతుల ఖాతాలలో రూ.88.94కోట్ల పరిహారం జమచేశామన్నారు. మిగులు 12.2125 ఎకరాల భూసేకరణ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.



సీతారామ లిఫ్ట్ ఇర్రిగేషన్ ప్రాజెక్టు (పాలేరు లింక్ కెనాల్ ) క్రింద ఏన్కూరు, కామేపల్లి, సింగరేణి, తిరుమలాయపాలెం, కూసుమంచి మండలాల్లో 1717.34ఎకరాల భూసేకరణకుగానూ 1569.39ఎకరాలకు ఆవార్డ్ పాస్ చేసి, ఇప్పటివరకు భూ పరిహారం క్రింద రూ.93.39కోట్లు, నిర్మాణాల పరిహారం క్రింద రూ.7.30కోట్లు విడుదల అయినట్లు ఆయన తెలిపారు. సీతారామ లిఫ్ట్ ఇర్రిగేషన్ ప్రాజెక్ట్ (సత్తుపల్లి ట్రంక్ కెనాల్) క్రింద 330.15ఎకరాల భూసేకరణకు గాను 325.30ఎకరాలకు ఆవార్డ్ పాస్ చేసి, రూ.19.59కోట్లు పరిహారం క్రింద ఇప్పటికి విడుదల చేసినట్లు ఆయన అన్నారు. ఏన్కూరు వద్ద 18ఎల్ కెనాల్, బుగ్గవాగు ప్రాజెక్టుల భూసేకరణ వేగవంతం చేయాలన్నారు. మున్నేరు రిటైనింగ్‌వాల్ కొరకు 190.16ఎకరాల భూసేకరణ ప్రక్రియ క్షేత్రస్థాయి తనిఖీలు చేసి పూర్తి చేయాలన్నారు. జిల్లాలో ఆయిల్ పామ్ ఇండస్ట్రీ రోడ్ల విస్తరణ, ఆర్‌యుబి, గోడౌన్ల నిర్మాణం, సింగరేణి కాలరీస్ కంపెనీకి సంబంధించి జెవిఆర్, ఓసిపి కిష్టారం ఓసిపి ప్రాజెక్టులకు కావాల్సిన భూసేకరణ పనుల్లో వేగం పెంచి, జాయింట్ సర్వేలు పూర్తిచేసి ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ప్రాజెక్టుల పూర్తితో రవాణా, సాగునీటి వ్యవస్థ బలపడి, జిల్లా అభివృద్ధి పథంలో పయనిస్తోందని, అభివృద్ధికి సహకరించాలని కలెక్టర్ అన్నారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ డి.మధుసూదన్ నాయక్, ఆర్డీవోలు జి.గణేష్, ఎల్.రాజేందర్, సర్వేఅండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి శ్రీనివాసులు, మైనింగ్ ఏడి సాయినాథ్, జాతీయ రహదారులు, రోడ్లు భవనాల ఇర్రిగేషన్, మున్సిపల్ రైల్వేశాఖల అధికారులు, జిల్లాలోని తహశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# రథయాత్ర మహోత్సవానికి మంత్రి తుమ్మలకు ఆహ్వానం

*ఖమ్మం కల్చరల్, జూన్ 14, ప్రభాతవార్త:*
ఇస్కాన్ ఖమ్మం ఆధ్వర్యంలో జూలై10న బుధవారం రోజున అంగరంగ వైభవంగా శ్రీజగన్నాథ్ రథయాత్ర మహామహోత్సవం నిర్వహిస్తుండగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హాజరుకావాలని జగన్నాథ భక్త బృందం సభ్యులు కోరారు. ఇందుకోసం మంత్రి తుమ్మలకు ఆహ్వానం అందించారు. 10వ తేదిన మధ్యాహ్నం 12.00గంటలకు వర్తక సంఘం నుండి మొదలై వైరా రోడ్ మీదుగా రోటరినగర్ రాజరాజేశ్వరి దేవస్థానం ఫంక్షన్‌హాల్ నందు సాయంత్రం 6గంటలకు ముగియనున్నదన్నారు. సాయంత్రం 6 నుండి 8గంటల వరకు భజనలు, శ్రీజగన్నాద్‌లీల కథ, మహారతిమహాప్రసాద వితరణ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇస్కాన్ బృందం ఖమ్మం అక్షయ పాత్ర ఆధ్వర్యంలో రోగులు, పేదలు, రైతులు, మార్కెట్ హమాలీలు, వివిధ పనుల నిమిత్తం ఖమ్మం వచ్చిన వారికి అక్షయపాత్ర ఆధ్వర్యంలో వరంగల్ నుండి



తీసుకొచ్చి బోజనం అందిస్తున్నారు. ఈ క్రమంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ ఇబ్బందులు తెలిసిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఖమ్మంలో కిచెన్‌షెడ్ ఏర్పాటు చేసి బోజనం తయారు చేసి వివిద వర్గాల వారికి అందించేలా చూడాలని కోరారు. ప్రభుత్వం తరుపున ఇస్కాన్ బృందానికి కావాల్సిన సౌకర్యాలు కల్పిస్తానని హామీ ఇచ్చారు.

## జలాంజనేయ స్వామి ఆధ్వర్యంలో మంత్రి తుమ్మల ప్రత్యేకపూజలు



*ఖమ్మం కల్చరల్, జూన్ 14, ప్రభాతవార్త:*
ఖమ్మం వైరారోడ్‌లోని జలాంజనేయస్వామి ఆలయ స్వర్ణోత్సవాలలో భాగంగా శుక్రవారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన తెలంగాన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మంత్రి తుమ్మలను ఆలయం మర్యాదలతో ఆలయంలోకి తోడుకొని వచ్చారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల రాష్ట్ర ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఆంజనేయస్వామిని వేడుకున్నారు. మంత్రితోపాటు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## రేపు ప్రాంతీయ మహాసభకు తరలిరండి

*రఘునాథపాలెం, జూన్ 14, ప్రభాతవార్త:*
ఈనెల 16వతేదిన నిర్వహించ తలపెట్టిన ప్రాంతీయ మహాసభకు తరలిరావాలని ప్రగతిశీల భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఎర్రబోయిన వెంకన్న పిలుపునిచ్చారు. ఈ మేరకు రఘునాథపాలెంలో మహాసభ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ మహాసభల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని సూచించారు. ఖమ్మంలోని రాంనరసయ్య కేంద్రంలో సోమవారం జరిగే ప్రాంతీయ మహాసభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నారాయణశంకర్, వెంకట్ నాగేశ్వరరావు, బోడ లాలు, రాము తదితరులు పాల్గొన్నారు.

# ఊట్కూర్‌లో నూతన మందిర ప్రతిష్ఠ ఆరాధన

## పాస్టర్లకు సన్మానం

*కామేపల్లి, జూన్ 14 ప్రభాతవార్త:*
కామేపల్లి మండలం ఊట్కూరు గ్రామంలో ఇమ్మానుయేల్ నూతన మందిరం ప్రతిష్ట సందర్భంగా ఆరాధన ను శుక్రవారం సాంప్రదాయబద్ధంగా అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కామేపల్లి, ఖమ్మం పాస్టర్స్ ఫెలోషిప్ సహకారంతో, సంఘ పెద్దలు, విశ్వాసులు, గ్రామస్తుల భాగస్వామ్యంతో ఆరాధన నిర్వహించారు. ఈ సందర్భంగా





ఇమ్మానుయేల్ మినిస్ట్రీస్ ఖమ్మంకు చెందిన రెవ.ఎన్ విజయరాజు పాల్గొని క్రీస్తు సందేశాన్నిచ్చారు. పాస్టర్ పవన్‌పాల్ సారథ్యంలో నిర్వహించారు. మందిరం ప్రారంభోత్సవంను పురస్కరించుకుని స్థానిక సేవకులను ఫాస్టర్ ఫెలోషివ్, ముచ్చర్ల మాజీ సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ తదితరులు సన్మానించి వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు, సంఘపెద్దలు, విశ్వాసులు, పాల్గొన్నారు.

# క్షయవ్యాధి నివారణపై అవగాహన కలిగి ఉండాలి

**-తొర్రూరు ఉప వైద్యాధికారి మురళీధర్**

మరిపెడ,జూన్14,(ప్రభాతవార్త)



ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో విధులు నిర్వహించే ప్రతి సిబ్బందికి క్షయ వ్యాధి నివారణపై అవగాహన కలిగి ఉండాలని తొర్రూరు ఉప వైద్యాధికారి డాక్టర్ మురళీధర్ అన్నారు. శుక్రవారం మరిపెడ ప్రాథమిక ఆరోగ్యకేంద్ర వైద్యాధికారి డాక్టర్ రవి ఆధ్వర్యంలో వయోజన బిసిజి వ్యాక్సిన్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18సంవత్సరాలు పైబడిన వారికి క్షయవ్యాధిని అంతం చేయడం కొరకు మూడు నెలల పాటు వ్యాక్సిన్ వేసే కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఈ టీకా కొరకు ప్రతి ఆశ, ఆరోగ్య సిబ్బంది ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిధిలో ఉన్న ఇంటింటికి వెళ్లి సర్వే చేయాలని కోరారు. ఈ వయోజన బిసిజి వ్యాక్సిన్ తీసుకొరావడానికి అర్హత ప్రమాణాలు ముఖ్యంగా 60ఏళ్ల పైబడిన వృద్ధులు, 18సంవత్సరాల కంటే తక్కువ ఉన్నవారు స్వీయ నివేదిత షుగర్ వ్యాధిగ్రస్తులు, స్వీయ నివేదిక ప్రస్తుతం గతంలో పొగత్రాగుట, జనవరి 2021నుండి క్రియాశీల టిబి వ్యాధి గ్రస్తులతో సన్నిహిత సంబంధం, గత 5సంవత్సరాలలో టిబి వ్యాధి సోకిన వారికి ఈ టీకా ఇవ్వకూడదన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డెమో ప్రసాద్, డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ వనాకర్‌రెడ్డి, కమ్యూనిటి మెడికల్ ఆఫీసర్ శాంతకుమారి, సూపర్‌వైజర్ సుదర్శన్, వెంకటేశ్వర్లు, శోభారాణి, వల్లెధవాఖాన వైద్యులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రైతురుణ మాఫీ చేసి కొత్త రుణాలు ఇవ్వాలి

కురవి,జూన్14,(ప్రభాతవార్త)




రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రైతుల పంట రుణమాఫీ చేసి వెంటనే కొత్త రుణాలు మంజూరి చేయాలని తెలంగాణ రైతుసంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు నల్లపు సుధాకర్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండలకేంద్రంలోని యూనియన్ బ్యాంకు ఎదుట రైతులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనందున రైతులకు ఉన్న పాత రుణాలను మాఫీ చేసి కొత్త రుణాలను మంజూరు చేయాలన్నారు. రైతు పంట పండించాలంటే పెట్టుబడులు అధికంగా పెట్టాల్సి వస్తుందని దీంతో రైతు అప్పులపాలు అవుతున్నాడన్నారు. పెట్టుబడులు లేక రైతు ఆత్మహత్యలు పెరుగుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు వెంకన్న, కృష్ణయ్య, వీరభద్రం, సత్యం, వెంకన్న, బిచ్చనాయక్, చిలుకమ్మ, సునిత, శంకర్, సాల్కి, రాజన్న తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోట్‌బుక్‌ల పంపిణీ

కురవి,జూన్14,(ప్రభాతవార్త)



మండలంలోని పెద్దతండా, బంచరాయితండా, బంగారిగూడెం, చౌల్లతండాలలో ఉన్న ప్రాథమిక పాఠశాలల్లో శుక్రవారం పిడిఎస్‌యు రాష్ట్ర నాయకులు బానోత్ దేవేందర్ పుట్టినరోజు సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు నోట్‌బుక్‌లు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్న నిరుపేద విద్యార్థులకు భవిష్యత్తులో కూడా తనవంతు సహాయం చేస్తానన్నారు. విద్యార్థిని విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు, గ్రామానికి పేరు తీసుకరావాలని కోరారు. విజయనాయక్, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సుధాకర్, లత, శ్రీదేవి, కేవై లత, సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

కురవి,జూన్14,(ప్రభాతవార్త)

మండలంలోని అయ్యగారిపల్లి విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మరామత్తుల కారణంగా నేడు ఉదయం 7.30గంటల నుండి 12.30గంటల వరకు విద్యుత్‌కు అంతరాయం కలుగుతుందని ఏఈ శారద శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సబ్‌స్టేషన్ పరిధిలోని అయ్యగారిపల్లి, మోద్దులగూడెం, నల్లెల, తిరుమలాపురం, కురవితో పాటు చుట్టుప్రక్కల తండాలకు విద్యుత్ అంతరాయం కలుగుతుందని వినియోగదారులు సహకరించాలని కోరారు.

## రక్తదానం ప్రాణదానంతో సమానం

**-ప్రపంచ రక్తదాన దినోత్సవం**

**-24వ సారి రక్తదానం చేసిన నహీమ్**

మహబూబాబాద్, జూన్14, (ప్రభాతవార్త)



ఉరుకులు పరుగుల జీవితాల్లో పక్క మనిషినే పట్టించుకొని ఈ రోజుల్లో ఒ వ్యక్తి తనకు సంబంధం లేకున్నా 24సార్లు రక్తదానం చేసి తన మానవీయతను చాటుకున్నాడు. వివరాల్లోకి వెళితే.. మహబూబాబాద్ ఎల్ఐసి కార్యాలయంలో ఏజెంట్‌గా పనిచేస్తూ అనేక సేవా కార్యక్రమాలు చేసేవారు. ఈక్రమంలోనే వరంగల్‌కు చెందిన రత్నప్రణయ్ స్థాపించిన సేవా స్వచ్ఛంద సంస్థ ద్వారా ఇప్పటి వరకు 24సార్లు(ఎ పాజిటివ్) రక్తదానం చేస్తూ ఎంతో మంది ప్రాణాలను కాపాడారు. ప్రపంచ రక్తదాన దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఒ మహిళకు రక్తం అత్యవసరం కావడంతో విషయం తెలుసుకున్న నహీమ్ స్థానిక ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో రక్తదానం చేశారు. అదేవిధంగా బ్లడ్ మోటివేటర్‌గా అనేక సామాజిక మాధ్యమాల ద్వారా ఎంతోమంది యువతియువకులకు అవగాహన కల్పిస్తున్నారు. ఇతను వృత్తిరీత్యా ఎల్ఐసి ఏజెంట్‌గా పనిచేస్తునే సేవాభావంతో పలువురికి సేవలు అందిస్తూ చురుకుదనంతో పనిచేసేవాడని సిబ్బంది, తోటి ఏజెంట్లు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులతో పాటు మహబూబాబాద్ ఎల్ఐసి కార్యాలయ సిబ్బంది నహీమ్‌ను అభినందించారు. అతను మా కార్యాలయంలో పనిచేయడం మాకు ఎంతో గర్వకారణంగా ఉందని ఎల్ఐసి ఏజెంట్లు సంతోషాన్ని వ్యక్తం చేస్తూ అతను నిండునూరేళ్ళ ఆయురారోగ్యాలతో చల్లగా ఉండాలని భగవంతున్ని కోరుకుంటున్నామని తెలిపారు. నహీమ్‌లాంటి వారిని ఆదర్శంగా తీసుకొని పలువురు రక్తదానం చేయాలి. ఈ సందర్భంగా మున్సిపాలిటికి చెందిన ప్రముఖులు, ప్రజలు, మేధావులు అభినందనలు తెలిపారు.

## విత్తన షాపుల్లో విస్తృత తనిఖీలు

బయ్యారం,జూన్14,(ప్రభాతవార్త)



మండలంలోని రామచంద్రాపురం, కొత్తపేట, బయ్యారంలో జిల్లా వ్యవసాయ అధికారి బి.అభిమన్యుడు, మండల వ్యవసాయ అధికారి బి.రాంజీలు శుక్రవారం పలు సీడ్స్ షాపుల్లో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. రామచంద్రాపురంలోని సనా ట్రేడర్స్, శ్రీరామ ఫర్టిలైజర్స్ సీడ్స్, సాయిబాబా ట్రేడర్స్, గంధంపల్లి, బయ్యారంలో లక్ష్మి ఫర్టిలైజర్ అండ్ పెస్టిసీడ్స్‌లో రిజిస్టర్లను, ఇన్వాయిస్ బిల్లులను, సీడ్ గోదాములను, ప్రిన్సిపల్ సర్టిఫికెట్స్‌ను, జియో టి, ఈ పాస్ మెషిన్లను పరిశీలించారు. నకిలీ విత్తనాలు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు. ఈ తనిఖీల్లో బయ్యారం క్లస్టర్ ఏఈవో అఖిల్‌కుమార్, కొత్తపేట క్లస్టర్ ఏఈవో పూజిత పాల్గొన్నారు.

# మహబూబాబాద్ వార్త

**మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల**

## నీట్ అవకతవకలపై సమగ్ర విచారణ జరిపించాలి

**-ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన**

మహబూబాబాద్,జూన్14,(ప్రభాతవార్త)




ఇటీవల జరిగిన నీట్ అవకతవకలపై సమగ్ర విచారణ జరిపించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు గుగులోతు సూర్యప్రకాష్ డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లాకేంద్రంలో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నీట్ పరీక్షలు నిర్వహించిన ఎన్‌టిఎను వెంటనే రద్దు చేయాలన్నారు. ఈ ఘటనపై తక్షణమే పారదర్శకంగా నిష్పక్షపాతంగా విచారణ జరిపించాలన్నారు. ఎన్‌టిఏ ద్వారా విద్య వికేంద్రీకరణకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించాలని ఎస్ఎఫ్ఐ పిలుపునిస్తుందన్నారు. సమగ్ర విచారణ చేసి రీ ఎగ్జామ్ నిర్వహించాలన్నారు. సంఘం నాయకులు జ్యోతిబసు, సింహాద్రి, వీరేందర్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## స్థాయికి మించి వైద్యం చేయరాదు

మరిపెడ,జూన్14,(ప్రభాతవార్త)



ఆర్ఎంపి, పిఎంపి వైద్యులు తమస్థాయికి మించి రోగులకు వైద్యం చేస్తే సహించేది లేదని తొర్రూరు ఉప వైద్యాధికారి డాక్టర్ మురళీధర్ ప్రైవేట్ వైద్యులను హెచ్చరించారు. శుక్రవారం మరిపెడ మున్సిపాలిటి కేంద్రంలోని పలు ప్రైవేట్ ధవాఖాలను క్షున్నంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో రిజిస్ట్రేషన్ లేని ధవాఖానాలను నడుపరాదన్నారు. అనుమతి లేని ఆసుపత్రుల యాజమాన్యంపై చర్యలు తీసుకుంటామన్నారు. ప్రాథమిక చికిత్స కేంద్రాలు ఏర్పాటు చేసి అర్హత లేకున్నా తమ పేర్ల ముందు డాక్టర్ అని వ్రాయడం క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ చట్టం-2010ప్రకారం నేరమని అందుకు వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. రోగులను ప్రలోభాలకు గురిచేస్తూ ఇంకొక పెద్దడాక్టర్ అంటూ వారిని పంపిస్తే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉప మాస్‌మీడియా అధికారి ప్రసాద్, హెల్త్ ఎడ్యుకేటర్ మహేందర్‌రెడ్డి, వనాకర్‌రెడ్డి, కృష్ణ, ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సామూహిక అక్షరభ్యాసం

మహబూబాబాద్,జూన్14,(ప్రభాతవార్త)

మండలంలోని జమాండ్లపల్లి ప్రాథమిక పాఠశాలలో స్పూర్తి ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో సామూహిక అక్షరభ్యాసం నిర్వహించినట్లు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుగులోతు కిషన్‌నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు ఉచితంగా పలుకలను పంపిణీ చేశారు. క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలను అదిరోహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అమ్మ స్పూర్తి ఎడ్యుకేషన్ అధ్యక్షుడు ఆర్.శ్రీధర్‌రెడ్డి, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.



# లింక్‌రోడ్డుకు మరమత్తులు కరువు

**రైతుల స్వంత డబ్బులతో రోడ్డు నిర్మాణం**

**ఎమ్మెల్యే స్పందించి పూర్తి చేయాలని రైతుల విన్నపం**

నెల్లికుదురు,జూన్ 14, (ప్రభాతవార్త)



మండలంలోని శ్రీరామగిరి గ్రామం నుండి లక్ష్మీపురం క్రాస్‌రోడ్డు మీదుగా ఆలేరు వెళ్ళడానికి అత్యంత ముఖ్యమైన డొంకరోడ్డును పాలకులుగానీ ,అధికారులుగానీ పట్టించుకోక పోవడంతో రైతులకు శాపంగా మారిందని పలువురు రైతులు ఆరోపిస్తున్నారు.ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ....డొంకరోడ్డును పాలకులుగానీ,అధికారులుగానీ పట్టించుకోకపోవడంతో రైతులమే సమిష్టిగా తమ స్వంత డబ్బులను పోగుచేసుకుని 60ట్రిప్పుల మొరాన్ని తోలించుకుని జెసిబి,డొజర్ల సహాయంతో చదును చేసుకుంటున్నామన్నారు. ఈ దారి గుండా నిత్యం 2వందల మంది రైతులు వారివారి వ్యవసాయ పనులకు రాకపోకలు చేస్తుంటారని,ప్రస్తుతం వర్షాకాలం కావడంతో బురదమయంగా తయారైందన్నారు.గతంలో ఈ రోడ్డును బాగుచేయాలని ఎన్నిసార్లు ప్రజా ప్రతినిదులకు, అధికారులకు విన్న వించుకున్నా ప్రయోజనం లేకుండా పోయిందన్నారు. ఇప్పటికైనా రైతులు పడుతున్న బాధలను స్థానిక ఎమ్మెల్యే గ్రహించి,స్పందించి రోడ్డు మరమత్తు పనులను పూర్తి చేయాలని రైతులు కోరుకుంటున్నట్లు తెలిపారు. శ్రీరామగిరి రైతులు నర్సింగ అశోక్, వెంకన్న, పొతరాజు యాదగిరి,నంద కృష్ణ, మడిపెద్ది చంద్రయ్య ,కదుదుల లింగారెడ్డి, పోతరాజు శ్రీశైలం,మాదిరి ప్రశాంత్, బొమ్మిడి వినోద్‌రెడ్డి, డొనికెన శ్రీనివాస్, పొరెండ్ల వెంకన్న, రంజిత్, సాయి,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## అడ్వైజరి కమిటీ మెంబర్‌గా కృష్ణారెడ్డి

చిన్నగూడూరు,జూన్14,(ప్రభాతవార్త)



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన రాష్ట్ర ఆయిల్ ఫామ్ అడ్వైజరి కమిటీని శుక్రవారం ఏర్పాటు చేశారు. ఈ కమిటీలో మండలంలోని జయ్యారం గ్రామానికి చెందిన కాంగ్రెస్‌పార్టీ జిల్లా జనరల్ సెక్రటరీ, ఆయిల్‌ఫామ్ సాగు రైతు వల్లూరి కృష్ణారెడ్డిని కమిటీ సభ్యునిగా రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ఈ సందర్భంగా వల్లూరి కృష్ణారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఆయిల్‌ఫామ్‌లపై రైతులతో మాట్లాడి వారికి అవగాహన కల్పిస్తూ ఆయిల్‌ఫామ్ సాగును పెంపొందిస్తానన్నారు. ఇతర దేశాల నుండి భారతదేశానికి ఆయిల్‌ఫామ్ దిగుమతులను తగ్గించాలంటే భారతదేశంతో పాటు తెలంగాణలో ఆయిల్‌ఫామ్ పంట సాగుపై దృష్టి పెట్టాలన్నారు. తన ఎంపికకు సహకరించిన రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రునాయక్, మహబూబాబాద్ పార్లమెంట్ ఎంపి బలరాంనాయక్, మహబూబాబాద్ జిల్లా డిసిసి అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ప్లాస్టిక్ స్థానంలో బయో డిగ్రేడబుల్ పాలిమర్లను వాడాలి

ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 14 (ప్రభాతవార్త) :

ప్లాస్టిక్ స్థానంలో బయో డిగ్రేడబుల్ పాలిమర్లను వాడాలి అని హైదరాబాద్ నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యుటికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ పూర్వపు రిజిస్ట్రార్, కేయూ రసాయనశాస్త్ర విభాగ విశ్రాంత ఆచార్యులు ఆచార్య సిహెచ్.సంజీవరెడ్డి అన్నారు. విశ్వవిద్యాలయ రసాయనశాస్త్ర విభాగ సెమినార్ హాల్‌లో విభాగ అధిపతి ఆచార్య టి.సవితా జ్యోత్స్న సారథ్యంలో ప్రభుత్వ పాలిటెక్నిక్ అధ్యాపకుల మూడు వారాల ఇండస్ట్రియల్ ట్రైనింగ్ ప్రోగ్రాంలో ఇంపార్టెన్స్ ఆఫ్ పాలిమర్స్ అనే అంశంపై విస్తృత ఉపన్యాసం చేశారు. ముఖ్యంగా పాలిమర్‌లను బయోడిగ్రేడబుల్ పాలిమర్‌లుగా మార్చడం, పరిశ్రమ, గృహావసరాలలో ఉపయోగించే వివిధ వర్గాల పాలిమర్లస్థానంలో బయోడిగ్రేడబుల్ వినియోగం వివరించారు. పాలిమర్‌లతో తయారైన ఉత్పత్తులు మనచుట్టూ ఉన్నాయని, వీటిలో సింథటిక్ ఫైబర్‌లు, పాలిథిలిన్ కప్పులు, ఫైబర్‌గ్లాస్, నైలాన్ బేరింగ్‌లు, ప్లాస్టిక్ బ్యాగులు, పాలిమర్ ఆధారిత పెయింట్‌లు, జిగురు, ఫోమ్ కుషన్, టెఫ్లాన్-కోటెడ్ వంటసామాను, దుస్తులు ఉన్నాయని అన్నారు. వీటిస్థానంలో బయోడిగ్రేడబుల్ దారాలు, పేపర్ కప్‌లు, జుట్ లేదా బట్టతో చేసిన సంచులు, ప్రకృతి సంబంధిత రంగులు, ఇతర వంటపాత్రలు వాడకం పెరగాలి అన్నారు. దీనిపై ప్రజల్లో చాలా చైతన్యం అవగాహన అవసరం అన్నారు. ఈకార్యక్రమంలో అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.



## ఫలించిన దాస్యం కృషి

**-హమాలీల సమస్యలు పరిష్కారం**

ప్రభాతవార్త-బాలసముద్రం:



గత కొన్ని రోజులుగా హమాలీలు చేస్తున్నటువంటి సమ్మెను ప్రభుత్వం మాజీ చీఫ్‌విప్‌బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్ కృషితో విరమించారు. బాలసముద్రంలోని హనుమకొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఐరన్, సిమెంట్ అండ్ హార్డ్వేర్ షాపు యజమానులతో చర్చలు జరిపారు. పెరిగినటువంటి ధరల నేపథ్యంలో వారు జీవించడానికి కనీసం ఇప్పుడు ఇస్తున్నటువంటి హమాలీల దినసరి కూలీ సరిపోక ఇబ్బందులు పడుతున్నటువంటి హమాలీల దినసరి కూలీ సరిపోక ఇబ్బందులు పడుతున్నటువంటి హమాలీలు గత కొన్ని రోజులుగా సమ్మె చేస్తున్నారు. ఈ విషయం ట్రేడ్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు దాస్యం వినయ్‌భాస్కర్ దృష్టికి తీసుకురాగా వారు గురువారం రోజున హమాలీలతో మాట్లాడారు. వారి సమస్యను పూర్తిగా విన్న తర్వాత శుక్రవారం రోజున షాపు యజమానులతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. గతంలో ఒక బస్తాకు రూ.6 ఉంటే ఇప్పుడు రూ.8కి పెంచడం జరిగింది. ఇంకా పలు సమస్యలను కూడా యజమానులతో చర్చించగా వారు కూడా సానుకూలంగా స్పందించారు. హమాలీల సమస్యలు పరిష్కరించడంతో పాటు ఇరువర్గాల మధ్య ఒప్పందం కూడా కుదుర్చడం జరిగింది. దీంతో హమాలీ కూలీలు సమ్మెను విరమించారు. హమాలీలంతా దాస్యం వినయ్‌భాస్కర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్ మాట్లాడుతూ హమాలీలంతా ఎటువంటి కోపతాపాలకు పోకుండా కలిసిమెలిసిగా పనిచేసుకొని యజమానులతో సఖ్యతగా మెలగాలని అన్నారు. మీ సమస్యలు ఏమైనా ఉంటే నా దృష్టికి తీసుకురావాలని, వాటిని పరిష్కరించే దిశగా ప్రయత్నం చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో సిమెంట్, ఐరన్ అండ్ హార్డ్వేర్ షాపుల యజమానులు, భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఎంజాల మల్లేశం, ట్రేడ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు గాదరబోయిన కొమురయ్య, ఉపాధ్యక్షులు గోంగళ్ల వెంకన్న, కార్యదర్శి నన్నెబోయిన రవి, కార్యవర్గ సభ్యులు మల్లేష్, రామ్మూర్తి, కుమారస్వామి, రాములు, కొండయ్య, యాకయ్య, అంజయ్య, రాజు, దేవేందర్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఎంవీటీసీలో క్యాంటీన్ ఏర్పాటుచేయాలి

**- ఏరియా ఎంవీటీసీ మేనేజర్‌కు టీబీజీకేఎస్ వినతి**

మణుగూరు, (ప్రభాతవార్త, జూన్ 14 :



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా ఎంవీటీసీ కార్యాలయం నందు ఫీడర్ క్యాంటీన్ సేవలు ఏర్పాటు చేయాలని ఏరియా టీబీజీకేఎస్ బ్రాంచి ఇన్‌చార్జి నాగెల్లి వెంకటేశ్వర్లు శుక్రవారం ఎంవీటీసీ మేనేజర్ జి.నాగేశ్వరరావును కలిసి వినతిపత్రం అందజేశారు. అధికారులు లక్ష్మణ్, బాలకృష్ణ, హనుమంతు, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## పారిశుద్ధ్య కార్మికుల వేతనాలు వెంటనే చెల్లించాలి : సిఐటియు

నెల్లికుదురు, జూన్ 14, (ప్రభాతవార్త)



గ్రామ పంచాయతీల్లో పారిశుద్ధ్య కార్మికులుగా విధులు నిర్వర్తిస్తున్న పారిశుద్ధ్య కార్మికుల వేతనాలు వెంటనే చెల్లించాలని కోరుతూ జిపి కార్మికుల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించిన అనంతరం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ బాలరాజుకు వినతి పత్రం అందచేసినట్లు సిఐటియు మండల కార్యదర్శి ఇసంపెల్లి సైదులు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ....గ్రామీణ ప్రాంతాలు,తండాల్లో నిత్యం గ్రామాల పారిశుద్ధ్యం తొలగింపుతో గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుతూ గ్రామాలను ఆరోగ్యంగా ఉంచుతున్న పారిశుద్ధ్య కార్మికులకు సుమారు 3నుండి12 నెలలుగా వేతనాలు అందకపోవడంతో కార్మికుల కుటుంబాలు రోడ్డున పడేపరిస్థితి దాపురించిందని తక్షణమే ప్రభుత్వం స్పందించి జిపి కార్మికులకు వేతనాలు చెల్లించి కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.అదే విధంగా జిపి కార్మికులకు పాఠశాలల్లో పారిశుద్ధ్యం పనులు అప్పగించడంతో పనిభారం పెరిగిందన్నారు.ప్రభుత్వం పాఠశాల అభివృద్ధికి లక్షలకోట్ల రూపాయలను ఖర్చు పెడ్తుందని,ఈ క్రమంలో పాఠశాలల్లో ఖాళీగా ఉన్న స్కావెంజర్లతోపాటు అటెండర్ల ఉద్యోగాలు భర్తీచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిపి వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి బొల్లం ఎల్లయ్య, ఉపాధ్యక్షులు తూళ్ళ ఎల్లయ్య, నర్సయ్య, క్రిష్ణ, వెంకన్న, విజయ, శ్రావణి,సుభాష్,వీరస్వామి,చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## తోటి ఉద్యోగి కుటుంబానికి ఆర్థిక సహాయం

నర్సింహులపేట,జూన్ 14, (ప్రభాతవార్త)

తోటి ఉద్యోగి అనారోగ్య కారణంగా మృతిచెందగా వారి కుటుంబానికి ఏదైనా ఆర్థిక సహాయం చేయాలన్న పట్టుదలతో స్పందించి ముందుకొచ్చి రూ.65వేల 650లను మృతుడు తొర్రూరు ఆర్టీసీ డిపోలో విజిలెన్సు హెడ్ కానిస్టెబుల్‌గా విధులు నిర్వర్తిస్తు మండల కేంద్రానికి చెందిన మంచినీళ్ళ రవీందర్‌రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా,మృతుని కుటుంబానికి అందచేశారు.తోటి ఉద్యోగులు గుడెల్లి ప్రేమలత తమ సహచరులకు వాట్సాఫ్ సమాచారం అందించడంతో స్పందించిన తోటి ఉద్యోగులు తమకు తోచినంతగా డబ్బులను వేసుకుని,డిపో సూపర్‌వైజర్ గోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో డబ్బులతోపాటు 25కేజీల బియ్యంను అందచేశారు.

## ప్రభుత్వ భవనాలు నిర్మించాలి

చిన్నగూడూరు,జూన్14,(ప్రభాతవార్త)

జిల్లాలో నూతనంగా ఏర్పడ్డ చిన్నగూడూరు మండలంలో ప్రభుత్వ భవనాలు నిర్మించి మండల అభివృద్ధికి సహకరించాలని బిజెపి రాష్ట్ర నాయకులు ధరంసోత్ వెంకన్న అన్నారు. శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసి సంబంధిత వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలో ప్రభుత్వ భూములు ఉన్నా అద్దె భవనాల్లో ప్రభుత్వ కార్యాలయాలు ఉన్నాయని సరైన వసతులు లేకపోవడం వలన మండల అభివృద్ధి కుంటుపడుతుందన్నారు. మండల అభివృద్ధికి సహకరించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

## మున్నూరుకాపు పటేల్స్ నూతన అసోసియేషన్ ఎన్నిక

మహబూబాబాద్ నెహ్రూసెంటర్,జూన్14,(ప్రభాతవార్త)

మున్నూరుకాపు పటేల్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఎన్నుకున్నారు. అసోసియేషన్ అధ్యక్షునిగా పిట్టల బుచ్చిరామారావు, కార్యదర్శిగా పిట్టల శ్రీకాంత్‌లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష,కార్యదర్శులు మాట్లాడుతూ తమను ఎన్నుకోవడంలో ముఖ్య భూమిక పోషించిన మున్నూరుకాపు సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. కుల అభివృద్ధికై పాటుపడతామన్నారు. ఈ సందర్భంగా ఎన్నికైన నూతన అధ్యక్ష, కార్యదర్శులను బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి శంతన్ రామరాజు సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్నూరుకాపు ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు జిన్నారెడ్డి శ్రీనివాస్, నాయకులు రమేష్, కుమార్, చంద్రశేఖర్, జగ్గయ్య, చిరంజీవి, వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రేషర్‌బాంబు పేలి మహిళకు గాయాలు

వెంకటాపురం(నూగూరు),జూన్14,(ప్రభాతవార్త):

మండల పరిధిలోని చొక్కల గ్రామానికి చెందిన సుమారు వంద మంది చత్తీస్‌ఘడ్‌లో ఉన్న బెదం మల్లన్న దర్శనం కోసం కాలినడకన అటవీ మార్గంలో వెళ్ళారు.ఈక్రమంలో బెదం మల్లన్న సమీప కొండల వద్దకు వెళ్ళేసరికి డ్రా సునీత అనే మహిళ మవోయిస్టులు అమర్చిన ప్రేషర్‌బాంబ్‌పై కాలు పడడంతో పేలుడు సంభవించింది.దీనితో కాలు ఛిద్రం కావడంతో ప్రక్కన ఉన్న సహచర గ్రామస్తులు ప్రయాణాన్ని మానుకొని అమెను జట్టిలు కట్టి వెంకటాపురం వైద్యశాలకు తీసుకువచ్చారు గాయం తీవ్రత అధికంగా ఉండడంతో ప్రాధమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యంకోసం భద్రాచలం ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు గాయం తీవ్రత అధికంగా ఉండడంతో వైద్యులు సునీతకి ఛిద్రమైన కాలు భాగాన్ని వైద్యులు తొలగించారు.ఇటీవలే వాజేడు మండలంలో జ గ గ్రామానికి చెందిన వ్యక్తి ఇటువంటి ప్రేషర్‌బాంబు పేలడంతో ప్రాణాలు కోల్పోయాడు ఆఘటన మరవ కముందే మళ్ళి అదే తరహా సంఘటన చో టుచేసు కోవడంతో ప్రజలు అందోళన చెందుతున్నారు.



## నేరాలు-దారుణాలు

## మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్

ప్రభాతవార్త ఎల్కతుర్తి:



మండలంలోని బావూపేట్ పెంచికల్పేట్ జగన్నాథ పూర్ మండల కేంద్రంతోపాటు వివిధ గ్రామాలలో మృతి చెందిన బీఆర్ఎస్ నాయకులు కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేసిన హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే ఒడితల సతీష్ కుమార్ మర్యాదపూర్వకంగా కుటుంబ సభ్యులను కలిసి తన ప్రగడ సంతాపం తెలియజేశారు. బీఆర్ఎస్ నాయకులకు, కార్యకర్తలకు కంటికి రెప్పలాగా చూసుకొని వారి సమస్యలపై ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూంటానని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్‌తో పాటు జెడ్పీ చైర్మన్ డాక్టర్ మారపల్లి సుధీర్ కుమార్, ఎంపీపీ మేకల స్వప్న, మండల పార్టీ అధ్యక్షులు పిట్టల మహేందర్, వైస్ ఎంపీపీ తంగడ నరేష్, సింగిల్ విండో అధ్యక్షులు శ్రీపతి రవీందరన గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ కల్వర్టుకు నాలా ఏది?

### -ప్రధాన రహదారిలో అసంపూర్తి

పరకాల-ప్రభాతవార్త:



అది పరకాల-హుజురాబాద్ రహదారి.ఆ దారిలోని పరకాల ఆర్టీసీ డిపో సమీపంలో దామెర చెరువు తూము నాలా కోసం పూరకవం కల్వర్టు సాక్ష్యంగా నిలిచిపోయింది.దానికి సంబంధించిన తూము నాలా కబ్జాదారుల ఆక్రమణతో మాయమైంది.కల్వర్టు మాత్రమే మిగిలి ఉంది.ఆ కల్వర్టు నీరు ప్రవహించడానికి గానూ అసంపూర్తిగా నిర్మించిన సైడ్ డ్రైనేజీతో మమతానగర్‌లోని లోతట్టు ప్రాంతం చిన్న చెరువులా మారిపోయి,ఏడు నెలల పాటు ఆ ప్రాంతవాసులు నడువేని దుస్థితి కల్పిస్తుంది.కాగా ఈ నెల 12న స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ముంపుకు గురయ్యే లోతట్టు ప్రాంతాలను అదనపు కలెక్టర్‌తో కలిసి సందర్శించి పరిశీలించారు.వర్షాకాలం ముంపుకు గురై ముప్పు ఏర్పడే ప్రాంతాలలో తక్షణమే నివారణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ఈ మేరకు ముంపు గురయ్యే ప్రాంతాలలో సత్వర చర్యలు చేపట్టాల్సి ఉంది.అందులో భాగంగా కల్వర్టు ప్రాంతంలో అసంపూర్తిగా మిగిలి ఉన్న డ్రైనేజీని తాత్కాలికంగానే ప్రోక్లెయిన్‌తో తవ్వించి కాలువ ఏర్పాటు చేసినట్లయితే డ్రైనేజీ ద్వారా నీరు ప్రవహం పారుతుంది.అలా ఆర్టీసీ డిపో తూర్పు గోడ వైపు ఉన్న నాలాను పునరుద్దరణ చర్యలు చేపట్టినట్లయితే గతంలో మాదిరిగా వరద నీరు నాగారం శివారులోని పైడిపల్లి చెరువులోకి ప్రవహిస్తుంది.ఈ మేరకు అధికారులు చర్యలు తీసుకున్నట్లయితే వరద ముంపు ఇబ్బంది నివారించే అవకాశం ఉంటుందని స్థానికులు చెబుతున్నారు.

## కడుపునొప్పి భరించలేక వృద్ధురాలు ఆత్మహత్య

భీమదేవరపల్లి ప్రభాతవార్త:



రంగయ్య పల్లి గ్రామంలో వృద్ధరాలు కడుపున విపరించలేక ఆత్మహత్య సంఘటన చోటుచే సుకుంది. స్థానిక వంగర ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపిన వివరాల ప్రకారం రంగయ్యపల్లి గ్రామానికి చెందిన సట్ల వీరయ్య(80) భార్య అయిన సట్ల రామక్క(77) గత కొద్ది రోజులుగా కడుపునొప్పి రావడంతో చికిత్స పొందిన కడుపునొప్పి భరించలేక మానసికంగా శారీరకంగా ఇబ్బందికి గురై ఈనెల 13న ఉదయం తెల్లవారు జామున వ్యవసాయ బావి దగ్గరికి వెళ్లి ఆత్మహత్య చేసుకుందని కుటుంబ సభ్యులు తెలిపిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. మృతురాలుకు నలుగురు కుమారైలు భర్త ఉన్నారు.

## రాజ్ కుమార్‌కు నంది అవార్డు


హసన పర్తి ప్రభాతవార్త:



తెలంగాణ ఆల్ మ్యారేజ్ బ్యూరో అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కాందారి రాజ్ కుమార్, పోచంపల్లి సమ్మయ్యలకు మహానంది పురస్కార్ అవార్డు హైదరాబాదులోని రవీంద్ర భారతిలో బుధవారం అందజేశారు. తెలంగాణ మ్యారేజ్ బ్యూరో మీడియేటర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్, తెలంగాణ ఆల్ మ్యారేజ్ బ్యూరో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు దాసరి ధర్మేందర్, జేపీసీ రాష్ట్ర కన్వీనర్ ఆధ్వర్యంలో ఈ అవార్డు అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్, ఎంపీ ఆర్.కృష్ణయ్య, బీసీ కమిషన్ చైర్మన్ వకలాభరణం కృష్ణమోహన్ రావు హాజరయ్యారు. హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం మడిపల్లి గ్రామానికి చెందిన కాందారి రాజ్ కుమార్ సామాజిక సేవలో భాగంగా పేద జంటలకు అనాధ జంటలకు ఉచితంగా పెళ్లిళ్ల చేస్తూ 2023-2023 గాను ఉత్తమ బ్యూరోగా ఎంపికైయ్యి ఈ అవార్డు అందుకున్నారు. హనుమకొండ జిల్లా మీడియేటర్ల పక్షాన సిద్దమల్ల శ్రీనివాస్, బాలయ్య, శ్రీనివాస్, అరికెలా కళావతి, చుంచు రాజశేఖర్, వేణు, రాఖీ గౌడ్, రాజేందర్, గడ్డం నాగేశ్వరరావు, కళావతి, రవి, కల్పన తదితరులు అభినందనలు తెలియజేశారు.

## యోగ శిక్షణా తరగతులు ప్రారంభం

హనుమకొండ ఎడ్యుకేషన్,(ప్రభాతవార్త):



అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈనెల జూన్ 16వ తేదీ నుండి హరిత యోగ శిబిరం ఆధ్వరనయంలో హనుమకొండలోని ఏషియన్ శ్రీదేవి మాల్‌లో యోగా శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు ప్రముఖ యోగా గురువు పోషాల శ్రీనివాస్ తెలిపారు. ఈ యోగా తరగతులు ప్రతిరోజూ ఉదయం 6 గంటల నుండి 7 గంటల వరకు జరుగుతాయని, సుమారు నెలరోజుల పాటు జరిగే ఈ శిబిరంలో 15 సంవత్సరాలు నిండిన వారు చేరవచ్చునని తెలిపారు. ఈ యోగా శిక్షణ శిబిరంలో ప్రాణాయామం ధ్యానం ఆసనాలు సూర్య నమస్కారాలు నేర్పించడంతోపాటు యోగా వల్ల ఆరోగ్యంతో పాటు దీర్ఘకాలిక రోగాలైన బీపీ, షుగర్, అల్సర్, ఆస్తమా, థైరాయిడ్ నిద్రలేమి, నడుమునొప్పి, వివిధ రకాల నొప్పుల నుండి ఏ విధంగా విముక్తి కలుగుతుందో వివరిస్తామని యోగా శిబిరానికి వచ్చే వారు తమ వెంట యోగా మ్యాట్, నోట్ బుక్, వాటర్ బాటిల్ తెచ్చుకోవాలని కోరారు. వివరాలకు 93947 6001 సెల్ నెంబర్లు సంప్రదించాలని కోరారు.

## ట్రిబుల్ ఆర్ బాధితులకు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు పర్చాలి

వలిగొండ ప్రభాతవార్త:



ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ నాయకులు నాటి ఎంపీ నేటి స్థానిక జిల్లా మంత్రి భువనగిరి ఎమ్మెల్యే, ఎంపీలు ట్రిబుల్ ఆర్ బాధితులకు మేము అధికారంలోకి వస్తే అలైన్మెంట్‌ను మారుస్తామని ఇచ్చిన హామీలను అమలు చేయాలని సీపీఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. మండల పరిధిలోని వర్కట్ పల్లి, గోకారం, పహిల్వాన్ పురం, పొద్దుటూర్, రెడ్ల రేపాక ఐదు గ్రామాల్లో ఈ రోడ్డు రావడంతో అనేకమంది చిన్న సన్నకారు రైతులు తమ భూములు కోల్పోవాల్సి వస్తుందన్నారు. మరొకపక్క చౌటుప్పల్ ఆర్డీవో జంక్షన్ల కోసం 103 ఎకరాలు భూసేకరణ చేయాల్సి వస్తుందని, దీనికి ప్రభుత్వం జీవో కూడా జారీ చేసిందని, రైతులు భూములు ఇవ్వమని తెగేసి చెబుతున్న మళ్లీ రైతులతో ఆర్డీఓల పరిధిలో అభిప్రాయ సేకరణ చేయాలని, పాస్ పుస్తకాలు, మిగతా డాక్యుమెంట్లు తీసుకురావాలని అధికారులు ఆదేశించడం ఏమిటని ప్రశ్నించారు. ఇప్పటికైనా స్థానిక జిల్లా మంత్రి, స్థానిక ఎమ్మెల్యే, ఎంపీలు వెంటనే స్పందించాలని, అలైన్మెంటును మార్చేందుకు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని, అవసరమైతే కేంద్ర ప్రభుత్వంతో పోరాడాలని, ఎన్నికలకు ముందు రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ఐవిఎఫ్ పోస్టర్ ఆవిష్కరణ

ఆలేరు ప్రభాతవార్త:

ఐవిఎఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ప్రమాణ స్వీకారం ఉత్సవ ఆహ్వాన పత్రికను పోస్టర్‌ను శుక్రవారం హైదరా బాద్ నాగోల్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈనెల 23 ఆదివారం ప్రకాష్ గార్డెన్‌లో జరిగే కార్యక్రమం ముఖ్యఅతిథులుగా భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, బూడిద బిక్షమయ్య గౌడ్‌లు హాజరవుతారని, ఇంటర్నేషనల్ వైశ్య షాప్ ఫెడరేషన్ సభ్యులు హాజరు కావాలని అన్నారు. ఐవిఎఫ్ సెంట్రల్ అడ్వైజర్ కమిటీ చైర్మన్ గంజి రాజమౌళి గుప్తకి ఐవిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు సెంట్రల్ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ గౌరవ ఉప్పల శ్రీనివాస్ గుప్తాకి, ఐవిఎఫ్ స్టేట్ అడ్వైజర్ ముత్యాల సత్తయ్యకి, ఐవిఎఫ్ రాష్ట్ర కమిటీ జనరల్ సెక్రటరీ వబ్బా శేఖర్ గుప్తాకి, ఐవిఎఫ్ అడిషనల్ జనరల్ సెక్రటరీ కటకం శ్రీనివాస్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.



# ధరణిలో పెండింగ్ ధరఖాస్తులను పరిష్కరించాలి

మొదటి పేజి తరువాయి :

ధరణిలో పెండింగ్‌లో ఉన్న ధరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని సిసిఎల్‌ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ జిల్లా కలెక్టర్‌లను ఆదేశించారు. శుక్రవారం హైద్రాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడుతూ లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ ప్రకటన కంటే ముందు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి 1.38లక్షల ధరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని అట్టి దరఖాస్తుల పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలన్నారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రాష్ట్రస్థాయిలో ప్రతి మంగళవారం, శుక్రవారం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే భూ సంబందిత సమస్యలను సైతం కలెక్టర్లకు బదిలీ చేయడం జరుగుతుందని వీటిని అత్యంత ప్రాధాన్యతతో సత్వరమే పరిష్క రించాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న భూముల రిజిస్ట్రేషన్ విలువ పెంపు ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తుందని దీనికోసం జిల్లాలో భూముల మార్కెట్ విలువ ప్రస్తుత రిజిస్ట్రేషన్ విలువ వివరాలతో కూడిన నివేదికను అందించాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో మహబూబాబాద్ నుండి పాల్గొన్న జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్ మాట్లాడుతూ జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ధరణి ధరఖాస్తులను ప్రత్యేక కార్యాచరణ అమలు చేసి త్వరలో పరిష్కరిస్తామన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం సంబందిత జిల్లా అధికారులతో మాట్లాడుతూ ప్రతి మండలంలోని తహశీల్దారు కార్యా



లయంలో పెండింగ్ ధరణి ధరఖాస్తులను స్కానింగ్ చేసేందుకు ప్రత్యేక బృందా లను సిద్దం చేసుకోవాలని, మండలాల్లో పెండింగ్‌లో ఉన్న ధరఖాస్తులను త్వరిత గతిన పరిష్కరించేందుకు రోజువారి లక్ష్యాలను కేటాయించడం జరుగుతుందని కలెక్టర్ పెర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో మహ బూబాబాద్, తొర్రూరు ఆర్డివోలు అలివేలు, నర్సింహరావు, కలెక్టర్ పర్యవేక్షకులు భద్రకాళి, రమణి, వివిధ మండలాల తహశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# నిషేధిత గుట్కాలు, పొగాకు ఉత్పత్తులను విక్రయిస్తే కఠినచర్యలు

మొదటి పేజి తరువాయి :

ప్రదేశాల్లో ధూమపానం, మద్యపానం నిషేధమని తెలిపారు. కిరాణా, పాన్‌షాపుల్లో నిషేధిత గుట్కాలు, సిగరెట్లు, పొగాకు ఉత్పత్తుల విక్రయాలు జరగకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వంద మీటర్ల పరిధిలో ప్రతీ పాఠశాల వద్ద ప్రతీ గ్రామపంచాయతీలలో అవగాహన పోస్టర్లను ఏర్పాటు చేయాలని, ఓరియంటేషన్ ప్రోగ్రాంను నిర్వహించాలని సూచించారు. ఎన్సీడీ కింద ఒకరిని నియమించాలని, ప్రతీ పాఠవాల వద్ద సాయంత్రాలు, రాత్రుళ్ల పోలీసు పెట్రోలింగ్ ద్వారా నిరంతర పర్యవేక్షణ చేయాలని తెలిపారు. బస్టాండ్, రైల్వేస్టేషన్‌లలో విస్తృత స్థాయిలో ప్రచార కార్యక్రమాలు నిర్వహించి అవగాహన కల్పించాలని సూచించారు. బస్టాండ్, రైల్వేస్టేషన్ వద్ద బాలకార్మికులు లేకుండా తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతీ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం డాక్టర్ మున్సిపల్ కార్యాలయాలు, ప్రతీ పాఠశాలను సందర్శించి ప్రతీవారం నివేదిక సమర్పించాలని స్పష్టం చేశారు. అలాగే కొట్పా (సిగరేట్స్ అండ్ అదర్ టొబాకో ప్రొడక్ట్స్ యాక్టు) ప్రకారం సెక్షన్-4 బహిరంగ ప్రదేశాల్లో ధూమపానం నిషేధం కింద కేసునమోదు చేసి సెక్షన్ 21కింద రూ.200 జరిమానా విధించడం జరుగుతుందని, సెక్షన్ 6ఎ-మైనర్లకు, మైనర్లచే పొగకు ఉత్పత్తుల విక్రయాల కింద కేసు నమోదు చేసి సెక్షన్ 24కింద





రూ.200 జరిమానా విధించడం జరుగుతుందని, సెక్షన్ 6బి వంద మీటర్ల రేడియస్‌లో ఏదైనా విద్యాసంస్థ పరిధిలో పొగాకు ఉత్పత్తుల విక్రయాల కింద కేసునమోదుచేసి సెక్షన్ 24కింద రూ.200జరిమానా విధించడం జరుగుతుందని, సెక్షన్5-ప్రత్యక్షంగా పరోక్షంగా నిషేధిత పొగాకు ఉత్పత్తుల ప్రకటనల కింద కేసు నమోదు చేసి సెక్షన్ 22కింద రూ.1000 జరిమానాతోపాటు రెండు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, కొన్ని సందర్భాల్లో రెండూనూ విధించడం జరుగుతుందని తెలిపారు. ఎవరైనా ఈ నిబంధనలను అతిక్రమిస్తే చట్టపరమైన కఠినచర్యలు తీసుకుంటామని, చట్టరిత్యా కేసులు నమోదుచేసి జరిమానా విధిస్తామని హెచ్చరించారు. అనంతరం డీసీపీ సీతారాం మాట్లాడుతూ బస్టాండ్, రైల్వేస్టేషన్ తదితర బహిరంగ ప్రదేశాల్లో పొగాకు నియంత్రణకు సంబంధించిన నిషేధిత అవగాహన సైన్ బోర్డులను పక్కాగా ఏర్పాటు చేయాలని సూచించారు. జువైనల్ జస్టిస్ యాక్టు- సెక్షన్ 77ప్రకారం పొగాకు ఉత్పత్తుల వాడకం, మైనర్లకు డ్రగ్స్ సరఫరా కింద కేసు నమోదు చేసి రూ.లక్ష జరిమానాతోపాటు ఏడుసంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో డీఎంహెచ్ఓ హరీష్ రాజ్, డీఆర్‌డీఓ మొగులప్ప, జీఎం ఇండస్ట్రీస్ మేనేజర్ రమేష్, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ సుధీర్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# రక్తదానం ఎందరికో ప్రాణదానం

## రక్తదానం శిబిరాన్ని ప్రారంభించిన డిఎంఅండ్‌హెచ్‌ఓ డా. అల్లెం అప్పయ్య

## హాజరైన మెడికల్ కాలేజి ప్రిన్సిపాల్ మోహన్ లాల్

## బ్లడ్ బ్యాంక్ ప్రోగ్రాం ఆఫీసర్ డా. పోరిక రవీందర్

ములుగు, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశం మేరకు ప్రపంచ రక్త దానం రోజున బ్లడ్ బ్యాంకు ప్రోగ్రాం ఆఫీసర్ డా. పోరిక రవీందర్ నాయక్ అధ్వర్యంలో శుక్రవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిఎంఅండ్‌హెచ్‌ఓ డా. అల్లెం అప్పయ్య హాజరై గవర్నమెంట్ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ డా. మోహన్ లాల్‌తో కలిసి ప్రారంభించారు. స్వయంగా డిఎంఅండ్‌హెచ్‌ఓ డా. అప్పయ్య మొదట రక్తదానం చేసి పలువురికి స్ఫూర్తినిచ్చారు. ఈ రక్తదానం క్యాంపుకు 13 మంది దాతలు తమ యొక్క రక్తాన్ని ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక వ్యక్తి ఇచ్చిన రక్తం ఎందరికో ప్రాణం పోస్తుందని అన్నారు. బ్లడ్ డొనేషన్ కార్యక్రమం 2004 లో ప్రారంభమైందని, ఈ సంవత్సరానికి 20 సంవత్సరాలు పూర్తి చేసుకున్నందున ముఖ్యమైనదిగా భావించి ఒకటి ఏటూరునాగారం, రెండవది ములుగులో నిర్వహించడం జరుగుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రతి సంవత్సరం నాలుగు లక్షల బ్లడ్ యూనిట్లు అవసరం ఉండగా, కేవలం మూడు లక్షల ఏడు వేల యూనిట్లు మాత్రమే ఉన్నట్లు నివేదికలు తెలుపుతున్నాయని పేర్కొన్నారు. ఇంకా 93 వేల బ్లడ్ యూనిట్స్ అవసరం ఉన్నందున ప్రతి ఒక్కరు రక్తదానం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఒక వ్యక్తి ఇచ్చే రక్తం ముగ్గురు లేదా నలుగురికి వివిధ రూపాల్లో ఉపయోగపడుతుందని అనగా ప్లేట్లెట్స్, ప్లాస్మా, రెడ్ బ్లడ్ సెల్స్, సర్జరీకి, రక్త హీనత వ్యక్తులకు, దీర్ఘకాలిక వ్యాధులైన హీమోఫీలియా, తలసిమియా వంటి వ్యాధులతో బాధపడే వారికి వినియోగిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనరల్ హాస్పిటల్ ప్రవీణ్ రెడ్డి, ఫిజీషియన్ డా. సునీత, ప్రోగ్రాం ఆఫీసర్ డా. రవీందర్, ల్యాబ్ టెక్నీషియన్ సతీష్, స్టాఫ్ నర్స్ జయప్రద మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



# మీ-సేవా కేంద్రాల్లో అధిక చార్జీలు వసూలు చేస్తే కఠినచర్యలు

## - జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



మీ- సేవా కేంద్రాల్లో అధిక చార్జీలు వసూలు చేస్తే కఠినచర్యలు తప్పవని అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ హెచ్చరించారు. శుక్రవారం జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్‌సింగ్ జిల్లాలోని మీ-సేవా కేంద్రాల యజ మానులు, ఆపరేటర్లతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సంద ర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మీ సేవా కేంద్రాల్లో అధిక చార్జీలు వసూలు చేయవద్దని, కేంద్రాలకు వచ్చిన సభ్యులతో మర్యాద పూర్వ కంగా నడుచుకోవాలని ఆదేశించారు. ఎవరికి కేటాయించిన చిరు నామా లలో మాత్రమే వారు కేంద్రాలను నడపాలని సూచించారు. రిజిస్ట్రేషన్, సర్టిఫికెట్‌ల జారీ తదితర వసూళ్లలో ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తే ఎవరైనా ఈ నిబంధనలను అతిక్రమించి అవకతవకలకు పాల్పడితే తగిన చర్యలు తీసుకుంటామని, అదేవిధంగా కేంద్రాలను రద్దుచేస్తామని హెచ్చ రించారు. ఈ సమీక్ష సమావేశంలో ఈ-జిల్లా మేనేజర్ దుర్గారావు, తెలంగాణ స్టేట్ టెక్నికల్ సర్వీసెస్ జిల్లా మేనేజర్ రాజు, తెలంగాణ స్టేట్ ఆన్‌లైన్ సర్వీసెస్ మేనేజర్‌రాకేష్, మీ-సేవా కేంద్రాల యజమానులు, ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనల మేరకు బక్రీద్ పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలి

## -అదనపు కలెక్టర్ సంధ్యారాణి

ప్రభాతవార్తప్రతినిధి-హన్మకొండ:



నిబంధనల మేరకు బక్రీద్ పండుగను ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సంధ్యారాణి పేర్కొన్నారు. బక్రీద్ పండుగ నేపథ్యంలో శుక్రవారం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ సంధ్యారాణి డీసీపీ రవీందర్‌తో కలిసి పశు సంవర్ధక, మున్సిపల్ పంచాయతీ, పోలీస్ అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నెల 17న బక్రీద్ వెటర్నరీ అధికారులు ధృవీకరించిన జంతువలను మాత్రమే వినియోగించాలన్నారు. పండుగ కోసం వాహనాల్లో తరలించే జంతువులకు అధికారులు జారీ చేసిన ధృవీకరణ పత్రాలు ఉండాలని స్పష్టం చేశారు. గోవుల అక్రమ రవాణా జగరకుండా చెక్‌పోస్టులను ఏర్పాటు చేయాలని పోలీస్‌శాఖకు సూచించారు. కబేలాల నిర్వాహకులకు అధికారులు అవగాహన కల్పించాలన్నారు. పండుగ ముగిసే వరకు మున్సిపల్,పంచాయతీ అధికారులు పారిశుద్ధ్య కార్మికులతో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలన్నారు. డీసీపీ రవీందర్, మాట్లాడుతూ జిల్లాలో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసు కుంటామని తెలిపారు. అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా పశుసందర్ధక అధికారి బాలకృష్ణ, జడ్పి సీఈవో రామిరెడ్డి, జిల్లా అన్నిమాపక అధికారి భగవాన్‌రెడ్డి, మున్సిపల్ కమీషనర్లు జోనా, పోలీస్ పంచాయతీ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పాపయ్యపల్లెకు హై లెవల్ బ్రిడ్జి నిర్మించాలి

## మంత్రి సీతక్కను కోరిన గ్రామస్థులు

ములుగు, ప్రభాతవార్త :

ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని పాపయ్యపల్లె గ్రామంలో బస్టాండ్ రోడ్ నుండి పల్లె ప్రకృతి వనం వరకు హై లెవల్ వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు చేయించి బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని గ్రామస్థులు మంత్రి సీతక్కను పత్రికా ముఖంగా కోరారు. రామప్ప చెరువు బ్యాక్ వాటర్ కారణంగా వర్షాకాలంలో గ్రామం మొత్తం నీటిలో మునిగి బస్టాండ్ రోడ్ నుండి పల్లె ప్రకృతి వనం వరకు బీటీ రోడ్డు మంజూరు చేయాలని వారు కోరారు. మంత్రిని కోరిన వారిలో నాయకులు గాజుల రాజ నర్సయ్య, స్వామి, సతీష్, సంపత్, వాలు నాయక్, స్వామి నాయక్, సాంబయ్య, రాకేష్, సురేష్ తదితరులు ఉన్నారు.